ఈనాటి
RNI-APTEL/25/A2739
# తెలుగోడు
EENAATI TELUGODU.. Telugu Daily
https://www.eenaatitelugodu.com




సంపుటి-1 | సంచిక - 03 | మంగళవారం 30 సెప్టెంబర్, 2025 | పేజీలు - 10 | వెల - రూ.. 5
Published From - Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Nellore, chittoor, Tirupati



# శభాష్ టీం ఇండియా

**ట్రోఫీ లేకుండానే విజయోత్సవ సంబరాలు జరుపుకున్న టీంఇండియా జట్టు...**
**పీసీబీ చీఫ్ మోసిన్ నఖ్వీ చేత ట్రోఫీ తీసుకోకుండా భారతీయుల ఆత్మగౌరవాన్ని కాపాడారంటూ దేశ ప్రజలనుంచి ప్రశంసలు..**

వివరాలు 2లో

### రాష్ట్ర ప్రభుత్వం తరఫున

# దుర్గమ్మకు పట్టు వస్త్రాలు

**అమ్మవారిని దర్శించుకున్న సిఎం దంపతులు**
**రాష్ట్రం సుభిక్షంగా వుండాలని కోరుకున్నా .. సిఎం చంద్రబాబు..**

**విజయవాడ, సెప్టెంబర్ 29:** ఇంద్రకీలాద్రిని అభివృద్ధి చేసి భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూలానక్షత్రం సందర్భంగా సోమవారం ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను సీఎం దంపతులు దర్శించుకున్నారు. చంద్రబాబు ఆలయానికి చేరుకోగానే మంత్రులు ఆనం రాంనారాయణ రెడ్డి, కొల్లు రవీంద్ర, ఎంపీ కేశినేని చిన్ని, జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, దేవదాయ శాఖ కమిషనర్, దేవాలయ పాలక మండలి ఛైర్మన్, ఈవో, ఆలయ కమిటీ సభ్యులతో పాటు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబుకు వేద పండితులు పరివట్టం చుట్టారు. ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. దర్శానానంతరం ముఖ్యమంత్రి దంపతులకు వేద పండితులు వేదాశీర్వచనమిచ్చి..తీర్ధ ప్రసాదాలు అందించారు. సీఎంకు అమ్మవారి చిత్రపటాన్ని మంత్రి ఆనం అందించారు.

**ప్రజలు ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలి**

దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలకు సేవలందిస్తున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. 'ప్రభుత్వం తరపున దుర్గమ్మ తల్లికి పట్టు వస్త్రాలు **సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నాను. రాష్ట్ర ప్రజలకు సుఖసంతోషాలు అందించాలని కోరుకున్నాను. దుర్గమ్మ దయతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది.. ప్రాజెక్టులన్నీ జలకళతో ఉన్నాయి. ప్రజలంతా ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలి...**



మిగతా 2లో

- హనుమంత వాహనంపై ఊరేగిన శ్రీవారు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- వాహనసేవలో పాల్గొన్న పెద్ద, చిన్న జీయర్ స్వాములు



2లో

### ప్రధాని మోడీ ప్రారంభించిన

# ఢిల్లీ బిజెపి ఆఫీస్

**దీన్ దయాళ్ మార్గ్‌లో నూతనంగా నిర్మించిన బిజెపి కార్యాలయం..**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 :** బీజేపీ ఢిల్లీ శ్రేణుల్లో సంబరాలు నెలకొన్నాయి. దీన్ దయాళ్ మార్గ్‌లో కొత్తగా నిర్మించిన ఢిల్లీ బీజేపీ కార్యాలయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారంనాడు ప్రారంభించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా, ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ్, పలువురు కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమలో పాల్గొన్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యాలయానికి సమీపంలోనే ఈ కొత్త కార్యాలయం ఏర్పాటు కాగా, ప్రస్తుతం పండిట్ పంత్ మార్గ్ నుంచి పని చేస్తున్న ఢిల్లీ బేజీపీ కార్యాలయం ఇక నుంచి దీన్ దయాల్ ఉపాధ్యాయ్ మార్గ్ నుంచి పనిచేయనుంది. ఇప్పటి వరకూ అ÷-దదెకుండటం, తాత్కాలిక కార్యాలయాల్లో పని చేసిన బీజేపీ కార్యాలయానికి ఇప్పుడు సొంత కార్యాలయం రావడం, అదికూడా నవరాత్రి రోజుల్లో ప్రారంభం కావడం పార్టీ శ్రేణుల్లో సంబరాలు నింపింది. బీజేపీ కొత్త కార్యాలయాన్ని 825 చదరుపు మీటర్ల ప్లాట్‌లో 5 అంతస్తులతో నిర్మించారు. వాహనాల పార్కింగ్ కోసం రెండు బేసమెంట్ లెవెల్స్ ఉన్నాయి. ఎకో-ఫ్రెండీ, అధునాతన సౌకర్యాలతో కార్యాలయాన్ని డిజైన్ చేశారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో కాన్ఫరెన్స్ రూమ్, రెసెప్షన్ ఏరియా, క్యాంటిన్,



మిగతా 2లో

### రేవంత్ సర్కార్ భరతం పట్టే

# బ్రహ్మాస్త్రం బాకీ కార్డ్

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**



**హైదరాబాద్, సెప్టెంబర్ 29 :** కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు ప్రారంభించిన 'బాకీ కార్డు' ఉద్యమమే రేవంత్ సర్కార్ భరతం పట్టే బ్రహ్మాస్త్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గల్లీ ఎన్నికలైనా, ఢిల్లీ ఎన్నికలైనా గెలిచేది బీఆర్ఎస్ పార్టీయేనని స్పష్టం చేశారు. తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నాయని అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరి, కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తాము ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోయారన్న భ్రమల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారని కానీ ప్రజలకు అన్నీ గుర్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభయహస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పతనాన్ని శాసిస్తుందన్నారు. రోమ్ నగరం

మిగతా 2లో

### మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను

# గట్టిగా నిరసిద్దాం

**మడకశిర నియోజకవర్గం తరహాలో కమిటీల నెట్వర్కింగ్ సిస్టం వుండాలి..**



**తాడేపల్లి సెప్టెంబర్ 29 :** ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణను గట్టిగా నిరసించాలని వైఎస్సార్సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. రేపటి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో జరిగే నిరసనలను విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ మేరకు వైఎస్సార్సీపీ ముఖ్య నేతలతో సజ్జల రామకృష్ణారెడ్డి.. టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.'ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను గట్టిగా నిరసించాలి. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసనలు చేపట్టాలిపార్టీ కమిటీల నియామకం నవంబర్ 20 నాటికి పూర్తి చేయాలి. పార్టీ సంస్థాగత బలోపేతంపై సీరియస్గా దృష్టిపెట్టాలి. నిబద్ధతతో, చురుగ్గా పని చేసే వారికి కమిటీలలో ప్రాధాన్యత ఇవ్వండి. పుంగనూరు, మడకశిర నియోజకవర్గాల తరహాలో కమిటీల నెట్వర్కింగ్ సిస్టమ్ అన్ని నియోజకవర్గాల్లో జరగాలి' అని పేర్కొన్నారు.

### నల్లధనంలో మోడీ

# ఒక్క రూపాయి ఐనా తెచ్చాడా..!

**15ఏళ్ల పదవిలో చంద్రబాబు ఏం చేశారు..**



వివరాలు 2లో

# శభాష్ టీం ఇండియా... దేశ వ్యాప్తంగా ప్రశంసలు

**తెలుగోడు... ప్రతినిధి**

ఆసియా కప్ 2025లో టీమ్ ఇండియా ఘన చరిత్ర సృష్టించింది. దుబాయ్ వేదికగా జరిగిన ఉత్కంఠ భరిత ఫైనల్ మ్యాచ్‌లో, భారత జట్టు 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి అభిమానులను ఆనందంలో ముంచెత్తింది. టీం ఇండియా గెలుపు తర్వాత ట్రోఫీ తీసుకోనప్పటికీ, జట్టు సభ్యుల ఆనందానికి మాత్రం ఎలాంటి ఢోకా లేదు. ఆ విజయానందాన్ని వారు వినూత్నంగా సెలబ్రేట్ చేసుకున్నారు. ప్రధానంగా సూర్యకుమార్ యాదవ్, శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, హార్దిక్ పాండ్యా వంటి స్టార్ ఆటగాళ్ల పోస్టులు ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. సెప్టెంబర్ 28న ఆదివారం దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్ ఫైనల్లో భారత జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచింది. కానీ మ్యాచ్ తర్వాత ట్రోఫీని అందుకోవడానికి భారత ఆటగాళ్లు నిరాకరించారు. ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్ మోహ్సిన్ నక్వీ నుంచి ట్రోఫీ అందుకోవడానికి బదులు, ఎమిరేట్స్ బోర్డ్ వైస్ ఛైర్మన్ ఖలీద్ అల్ జరూనీ నుంచి ట్రోఫీ తీసుకోవాలని భారత జట్టు కోరింది. ఈ అభ్యర్థనను నక్వీ తిరస్కరించడంతో, ఆయన ట్రోఫీని, మెడల్స్‌ను తీసుకుని తన హెూటల్ గదికి వెళ్లిపోయారని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు. ఈ సంఘటన క్రికెట్ చరిత్రలోనే ఒక అరుదైన సంఘటనగా నిలిచింది. ట్రోఫీ లేకుండానే సెలబ్రేషన్స్ అయితే ట్రోఫీ లేకున్నా కూడా భారత జట్టు మాత్రం నిరాశ పడలేదు. ఆటగాళ్లు ఖాళీ డైస్‌పై తమ విజయోత్సవాన్ని జరుపుకున్నారు.కాగా దేశ ప్రజలు కూడా టీం ఇండియా తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తున్నారు. పాకిస్తాన్‌కు చెందిన మోసిత్ నఖ్వీ చేతి నుంచి ట్రోఫీ అందుకోకుండా సరైన బదులే ఇచ్చారని ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఆపరేషన్ సింధూర్‌ని ఎలా విజయవంతం చేసుకున్నామో అదేవిధంగా ఆపరేషన్ ఆసియా కప్‌విజయవతం కావడంతో భారత ప్రజల ఆనందానికి అంతు లేకుండా పోయింది. భారత జట్టులోని ఆటగాళ్లు ట్రోఫీని తీసుకోకుండా వచ్చినందుకు దేశ వ్యాప్తంగా పాకిస్తాన్‌కు బుద్ధొచ్చేలాగా మంచిగా సమాధానం ఇచ్చారంటూ సమాన్యులు సైతం చర్చించుకోవడం గమనార్హం....................

బ్యాటింగ్, బౌలింగ్ అంతటా మానవాళ్లు ఆధిపత్యం ప్రదర్శించడాన్ని ఎంజయ్ చేశారు. పాకిస్థాన్‌పై అదిరే విజయం సాధించి భారత్ ఆసియా కప్ విజేతగా నిలిచింది. ఉత్కంఠగా సాగిన ఫైనల్ పోరులో దాయాది జట్టుపై టీమ్‌ఇండియా 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బౌలర్లు విజృంభించడంతో పాక్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు తమదైన శైలిలో విజృంభించి పాక్‌కు చెమటలు పట్టించారు. ఈ క్రమంలో టీమ్‌ఇండియా ఆసియాకప్ 2025 విజేతగా నిలిచింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆత్మవిశ్వాసమే బ్రహ్మాస్త్రంగా చేసుకొన్న భారత క్రికెటర్లు కఠిన పరిస్థితుల్లోను పాక్‌ను సులభంగా ఓడించారు. మ్యాచ్ ప్రారంభంలో ప్రత్యర్థి ఓపెనర్ల దూకుడును మన బౌలర్లు చూసినప్పటికీ.. ఎటువంటి ఆందోళన లేకుండా ఏకాగ్రతతో వారిని కుప్పకూల్చారు. బ్యాటింగ్ సమయంలో క్రికెటర్లు మన టాప్ బ్యాటర్లు త్వరగా ఔటవడాన్ని చూశారు. అయినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా తమ ఉక్కు సంకల్పంతో ప్రశాంతంగా, ఓపిగ్గా లక్ష్య ఛేదన పూర్తి చేశారు. పాకిస్థాన్‌ను ఫైనల్‌లో చిత్తు చేసిన టీమ్‌ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంతో దేశం మొత్తం సంబరాల్లో మునిగిపోయింది. టాస్ గెలిచిన భారత జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టు 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేసింది. ఇలా ఓవరాల్‌గా తొమ్మిదోసారి ఆసియాకప్‌ను టీమ్‌ఇండియా కైవసం చేసుకుంది. ఏడుసార్లు వన్డే ఫార్మాట్లో, రెండుసార్లు టీ20 ఫార్మాట్లో ఈ టోర్నీలో విజయం సాధించి చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖులు, మాజీలు టీమ్‌ఇండియాకు సోషల్ మీడియా వేదికగా తమ అభినందనలు, శు



భాకాంక్షలు తెలిపారు. అదే సమయంలో రాత్రి అంతటా బాణాసంచా కాల్చి ఎంజాయ్ చేశారు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ 'ఎక్స్' వేదికగా భారతజట్టును అభినందించాడు. 'వెల్ డన్ ఇండియా. ఒత్తిడిలో భారత జట్టు మొదట బంతితో తర్వాత బ్యాట్‌తో రాణించింది. భారత యువ క్రికెటర్లు అద్భుతం' అని అన్నాడు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్.. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌కు సంబంధించి మూడు పోస్టులు పెట్టాడు. 'వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌లు మ్యాచ్ విన్నర్లు. వీరు మిడిల్ ఓవర్లలో చక్కగా బౌలింగ్ చేశారు' 'పాకిస్థాన్ తన ఎనిమిది వికెట్లను భారత స్పిన్నర్లకు సమర్పించుకుంది' 'తిలక్ వర్మలో చాలా నైపుణ్యముంది. అతడి టెక్నిక్ బాగుంది. అతడు క్రీజులో చివరివరకు ఉండి.. ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమ్ ఇండియా నెగ్గేలా చేశాడు. అతడు చాలా మెరుగయ్యాడు. నిలకడగా కూడా రాణించాడు. ఆసియా కప్ 2025ను టీమ్‌ఇండియా కైవసం చేసుకోవడంపై బీసీసీ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా స్పందించారు. 'ఆసియాలో ఓటమి ఎరుగని విజేత. పాకిస్థాన్‌పై 3-0తో గెలిచిన టీమ్‌ఇండియాకు అభినందనలు వెల్లువెత్తాయి. తిలక్‌వర్మ, కుల్‌దీప్ ఒత్తిడిలోనూ అద్భుతంగా రాణించారు.భారత జట్టు విజయంపై ఐసీసీ ఛైర్మన్ జైషా ఎక్స్‌లో తన స్పందనను తెలిపారు. 'ఆసియా కప్ 2025ను గెలుచుకున్న టీమ్‌ఇండియాకు అభినందనలు. ఇండియన్ క్రికెట్‌లో ఇది గర్వించదగ్గ క్షణం. భారతజట్టు ప్రదర్శన అత్యద్భుతం. ఈ టోర్నీలో టీమ్‌ఇండియా నిలకడగా రాణించింది. ఆటగాళు ,, సహాయ సిబ్బందికి అభినందనలు వెల్లువెత్తాయి. టీమ్‌ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా , కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హర్షం వ్యక్తంచేశారు. పాక్‌పై భారత్ విజయం సాధించిన తీరుని ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. ఈక్రమంలో ఆసియా కప్‌పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విజయాల సంబరాల్లో మునిగి అందరూ క్రికెటర్లను ప్రశంసిస్తున్నారే తప్ప.. ఎవరూ తెర వెనక కృషిని పట్టించుకోవట్లేదని విచారం వ్యక్తంచేశారు. తరచూ జట్టు కోసం నిందలు పడే కోచ్ గంభీర్, టీమ్‌ను ఎంపిక చేసిన సెలక్టర్ల ను అభినందించాలన్నారు. జట్టు తప్పు చేస్తే ఎప్పుడూ వారే నిందలు పడతారని.. అదే టీం విజయం సాధించినప్పుడు మాత్రం ఎవరూ వారిని పట్టించుకోరని పేర్కొన్నారు. ఈసారి అన్నీ పక్కాగా చేసినందుకు కోచ్‌ను, సెలక్టర్లను అభినందిద్దాం అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# నల్లధనంలో మోడీ రూపాయి అయినా తెచ్చాడా..!

## 15 ఏళ్ల పదవిలో చంద్రబాబునాయుడ ఏం చేశారు...మాజీ ఎంపీ చింతా మోహన్

**అమరావతి,సెప్టెంబర్ 29 :** ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చింతా మోహన్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. 'భారత దేశ వ్యాప్తంగా భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర సాగుతోంది. 11 ఏళ్లుగా ప్రధానిగా మోడీ కొనసాగుతున్నారు. నల్లధనం బయటకు తీస్తా అన్న మోడీ ఇప్పటికి ఒక్క రూపాయి తీసాడా?. మోడీ చెప్పిన వాగ్దానం అమలులో పూర్తిగా ఫెయిల్ అయ్యారని మండిపడ్డారు. ప్రతి ఒక్కరి ఖాతాల్లో 15 లక్షలు వేస్తామన్న మోడీ ఇంతవరకు ఒక్క పైసా కూడా వేయలేదు. ఒక్క ఉద్యోగం అయినా ప్రధాని ఇచ్చాడా?. ఉద్యోగాలు రాక పట్టభద్రులు పారిశుధ్య కార్మికులుగా మారుతున్నారు' అని చింతా మోహన్ ఫైర్ అయ్యారు. '15 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు రాష్ట్రానికి ఏమైనా చేశాడా?. తన సొంత నియోజకవర్గానికి కూడా ఏమి చేయలేదు. అభివృద్ధి అభివృద్ధి అంటున్న చంద్రబాబు కనీసం ఇడ్లీ కొట్టు కూడా పెట్టలేదు. సామాజిక న్యాయం అంటూ కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు. చంద్రబాబు స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కులాల మధ్య గొడవలు పెట్టారు. దళితులకు న్యాయం అంటున్న నీవు 2 ఏళ్ళు సీఎంగా మాదిగలకు ఇవ్వు. దళితులు, మైనార్టీలు సంతోషంగా లేరు. ఒకప్పుడు పేదల గురించి అసెంబ్లీలో మాట్లాడేవారు కానీ.. ఇప్పుడు పరిస్తితి అలా లేదు. పనికిమాలిన మాటలు మాట్లాడు కునేందుకు అసెంబ్లీని వాడుకుంటున్నారు. రాష్ట్రంలో పేరుకే కూటమి.. కానీ వారిలో వారికే ఐక్యత లేదు. రాష్ట్రంలో 2024లో జరిగిన ఎన్నికలు పలు అనుమానాలకు దారి తీస్తుంది. ఈవీఎం ట్యాంపరింగ్ జరిగినట్లు అనుమానాలు ఉన్నాయి. చంద్రబాబుపై ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత ఏర్పడింది. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం పూర్తిగా తప్పు. పెండింగ్ లో ఉన్న 15 మెడికల్ కళాశాలల నిర్మాణాలు పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అమరావతి కి ఉన్న నిధులు మెడికల్ కళాశాలల నిర్మాణానికి లేవా?' అని చింతా మోహన్ ప్రశ్నించారు.



# రేవంత్ సర్కార్ భరతంపట్టే బ్రహ్మాస్త్రం బాకీ కార్డ్

తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించుకున్నట్టుగా, హైదరాబాద్ నగరం సమస్యలతో ఆగమాగం అవుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త నగరం కడతానంటూ ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ అసమర్థతతో హైదరాబాద్‌లో చెత్త తీసేవారు కరువయ్యారని, డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, వీధి దీపాలు వెలగడం లేదని మండిపడ్డారు. ఉన్న నగరాన్ని ఉద్ధరించలేని వారు కొత్త నగరం కడతామని ఫోజులు కొట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పేర్చలేదని, కనీసం ఉన్న రోడ్లను కూడా సరిగా నిర్వహించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు, మహిళలు, వృద్ధులు, నిరుద్యోగులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఎరువుల కోసం రైతులు యుద్ధాలు చేసే దుస్థితి ఉండేదని, నేడు మళ్లీ అవే రోజులు దాపురించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువుల కోసం క్యూలైన్లలో చెప్పులు పెట్టే, ప్రాణాలు కోల్పోయే దారుణ పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని, తిరిగి కేసీఆర్ నాయకత్వాన్ని ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న మాగంటి గోపినాథ్ నాయకత్వంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కలేదని గుర్తుచేశారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఆయన సతీమణి మాగంటి సునీతను ప్రజలు బంపర్ మెజారిటీతో గెలిపించడం ఖాయమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రదీప్ చౌదరి వంటి ప్రజాబలం ఉన్న నాయకుల చేరికతో బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. తెలుగువారి ఖ్యాతిని యావత్ భారతదేశానికి చాటిచెప్పింది ఎన్టీఆర్ అయితే, తెలంగాణ అస్తిత్వ పతాకాన్ని, సత్తాను హిమాలయాల స్థాయిలో ఎగరేసింది కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు.



# హనుమంత వాహనంపై ఊరేగిన శ్రీవారు

**తిరుమల,సెప్టెంబర్ 29 :** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు సోమవారం ఉదయం 8 గంటలకు శేషాచలాధీశుడు శ్రీ కోదండ రాముని అవతారంలో ధనుస్సు, బాణం ధరించి తన భక్తుడైన హనుమంతునిపై ఊరేగి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.......... వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామి వారిని కీర్తిస్తుండగా, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతి స్థానం అద్వితీయం. చతుర్వేద నిష్ణాతుడుగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధుడైన ఆంజనేయుడు వేంకటాద్రివాసుని మూపున వహించి దర్శనమిచ్చారు. గురు శిష్యులైన శ్రీరామ హనుమం తులు తత్త్వ వివేచన గావించిన మహనీయులు కనుక వాహ్య వాహకరూపంలో ఈ ఇరువురిని చూసిన వారికి పుణ్య ఫలం లభిస్తుంది.

సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు స్వర్ణరథంపై శ్రీమలయప్ప స్వామివారు భక్తులను కటాక్షిస్తారు. రాత్రి 7 గంటలకు గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ, తదితరులు, వేలాదిగా హాజరైన భక్తాదులు స్వామివారిని దర్శించుకున్నారు.





# దుర్గమ్మకు పట్టువస్త్రాలు

(మొదటి పేజీ (తరువాయి)



రాష్ట్ర సంపద పెరగాలి. నవరాత్రుల సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు దుర్గమ్మను దర్శించుకుంటున్నారు. ఇవాళ ఒక్క రోజే 1.20 లక్షల మంది అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశాం. పవిత్రతను కాపాడుతూ ఎక్కువ మందికి దర్శన భాగ్యం కల్పించేలా ఏర్పాట్లు చేశాం. ప్రసాదంలో నాణ్యత పెంచాం, వీఐపీ దర్శనాలను క్రమబద్ధీకరించాం. ఎక్కువ సమయం సాధారణ భక్తులకే కేటాయించాం." అని సీఎం చెప్పారు.

**ఘనంగా పుష్కరాల నిర్వహణ**

"దుర్గమ్మ ఆశీస్సులతో ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోంది. ప్రజలకు సేవ చేస్తున్న కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలను దుర్గమ్మ ఆశీర్వదించాలని కోరుకున్నాను. 2014-19 మధ్య కాలంలోనే దుర్గగుడి అభివృద్ధికి చర్యలు తీసుకున్నాం. నేడు మళ్లీ అభివృద్ధి పనులు చేస్తున్నాం. ఒకేసారి 1,500 మందికి సరిపడేలా రూ.26 కోట్లతో అన్నప్రసాద భవనం నిర్మిస్తున్నాం. ఆరు నెలల్లో దీన్ని అందుబాటులోకి తెస్తాం. రూ.27 కోట్లతో కొత్త ప్రసాదం తయారీ కేంద్రాన్ని మూడు నెలల్లో పూర్తి చేస్తాం. రూ.5 కోట్లతో పూజా మండపం, దాతల సహకారంతో యాగశాల నిర్మిస్తాం. రూ.14 కోట్లతో ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ వంటి వాటిని ఐదు నెలల్లో పూర్తి చేస్తాం. 2027 గోదావరి, 2028 కృష్ణా పుష్కరాలు కూడా ఘనంగా నిర్వహిస్తాం. ప్రభుత్వం చేసే మంచి పనులకు దుర్గమ్మ దీవెనలు ఉండాలి. దసరా సందర్భంగా విజయవాడ ఉత్సవ్ నిర్వహిస్తున్నాం. దసరా అంటే విజయవాడ గుర్తుకు వచ్చేలా కార్యక్రమాలు చేపట్టాం. తిరుమల కొండపై ఉన్నంత స్థలం..ఇంద్రకీలాద్రిపై లేదు. విజయవాడ నగరంలోనే వసతి ఏర్పాటు చేసుకోవాలి. అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నాం. ఆదాయం లేని దేవాలయాలకు ప్రభుత్వం నిధులు ఇస్తోంది' అని ముఖ్యమంత్రి వివరించారు.

# మోడీ ప్రారంభించిన ఢిల్లీ బిజెపి ఆఫీస్

(మొదటి పేజీ (తరువాయి)



300 సీట్ల సామర్థ్యం కలిగిన ఆడిటోరియం ఏర్పాటు చేసారు. రెండో అంతస్తులో పార్టీ సెల్స్, సిబ్బందికి వసతి కల్పించారు. మూడో ఎ÷-లోర్ పార్టీ ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, సెక్రటరీలకు కేటాయించారు. టాప్ ఫ్లోర్‌ను ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్)కు రిజర్వ్ చేశారు. ఢిల్లీ ఎంపీలు, రాష్ట్ర స్థాయి ఇన్‌చార్జి నేతలకు రూములు కేటాయించారు. రూ.2.23 కోట్ల వ్యయంతో కొత్త కార్యాలయ నిర్మాణం జరిగింది.

# అమెరికాలో తెలుగు సినిమాలకు బిగ్ షాక్



**వాషింగ్టన్ సెప్టెంబర్ 30:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇండియన్ సినిమాలకు భారీ షాక్ ఇచ్చారు. విదేశీ సినిమాలపై 100శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించారు. అమెరికాలో నిర్మించే చిత్రాలకు మినహాయించారు. ట్రంప్ నిర్ణయంతో తెలుగు సినిమాలపై టారిఫ్ ఎఫెక్ట్ పడనుంది. దీంతో అమెరికాలో విడుదల చేసే టాలీవుడ్ సినిమాలు వందశాతం టారిఫ్ చెల్లించాల్సి ఉంది.విదేశీ సినిమాలపై 100శాతం విధిస్తూ ట్రంప్ తన ట్రూత్ సోషల్ వేదికగా ట్వీట్ చేశారు. అందులో 'మా సినిమా నిర్మాణ వ్యాపారం అమెరికా సంయుక్త రాష్ట్రాల నుండి ఇతర దేశాలు దొంగిలించాయి. ఇది చిన్నపిల్లవాడి నుండి మిఠాయి దొంగిలించినట్లే. బలహీనమైన, అసమర్థ గవర్నర్తో కాలిఫోర్నియా తీవ్రంగా దెబ్బతింది. ఈ దీర్ఘకాలిక, ఎప్పటికీ అంతం కాని సమస్యను పరిష్కరించేందుకు, అమెరికా వెలుపల నిర్మించే అన్ని సినిమాలపై 100 శాతం సుంకం విధిస్తున్నాను'అని పేర్కొన్నారు.

# విజయ్ పార్టీ నాయకులపై కేసు

**చెన్నై, సెప్టెంబర్ 29 :** తమిళనాడులోని కరూర్‌లో టీవీకే పార్టీ నాయకులు నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ పార్టీ అధినేత విజయ్ ప్రచారసభలో శనివారం తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనను రాజకీయం చేయబోమని, దీనిపై విచారణకు నియమించిన ఏకసభ్య కమిషన్ నివేదిక ఆధారంగా తగిన చర్యలుంటాయని ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ తెలిపారు. తొక్కిసలాట నెలకొన్న ప్రాంతంలో చెల్లాచెదురుగా పడిన చెప్పులు, చిరిగిన బ్యానర్లు, నలిగిన పార్టీ కండువాలు ఈ ఘటనకు మూగసాక్ష్యాలుగా నిలిచాయి. ఈ తొక్కిసలాటలో మృతుల సంఖ్య సోమవారానికి 41కి చేరింది. 80 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. మృతి చెందిన వారిలో ఒక్క కరూర్ జిల్లాకు చెందినవారే 32 మంది ఉన్నారు. జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఆదివారం ఘటనాస్థలిని పరిశీలించి, దుర్ఘటనకు సంబంధించి ఆరా తీశారు. సోమవారం క్షతగాత్రులను విచారిస్తున్నారు. మృతులకు నివాళిగా నిన్న (ఆదివారం) కరూర్ జిల్లాలో 15వేల దుకాణాలకు పైగా వ్యాపారులు మూసివేశారు. తొక్కిసలాట ఘటన నేపథ్యంలో టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సి ఆనంద్, పార్టీ కరూర్ పశ్చిమ జిల్లా కార్యదర్శి మతియళగన్, నిర్మల్‌కుమార్ సహా నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఒక దశలో విజయ్‌ను అరెస్టు చేయవచ్చనే ఊహాగానాలు కూడా వినిపించాయి.



# శ్రీ సరస్వతి దేవి అలంకరణలో పెద్దమ్మ తల్లి దర్శనం

**యాడికి, సెప్టెంబర్ 29 :**
శరన్నవరాత్రులను పురస్కరించుకొని యాడికి మండలం కేంద్రం లోని మైన్ బజార్ లో ఉన్న పెద్దమ్మ తల్లి అమ్మవారి ఆలయాల్లో అర్చకులు భక్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాడికి మెయిన్ బజార్లో ఉన్న పెద్దమ్మ తల్లి అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం అమ్మవారి ఆలయంలో హెూమం.దేవి అభిషేకం, రుద్రాభిషేకం. సుందరకాండ పారాయణం సహస్ర కుంకుమార్చన మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం. సాయంత్రం ప్రదోషకాల పూజ అంకురార్పణ, శతనామ కుంకుమార్చన, అమ్మోరు పల్లకి సేవ, వేద పారాయణం, స్వస్తి వచనం, విశేష హారతులు, మహా మంగళహారతి అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. యాడికి పెద్దమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాల రంగురంగుల పూలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
మధ్యాహ్నం పెద్దమ్మ ఆలయ వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.యాడికి లోని సొంత మార్కెట్లో ఉన్న చౌడేశ్వరి దేవి ఆలయంలో. కోన రోడ్డులో ఉన్న చౌడేశ్వరి దేవి ఆలయంలో. అంబా భవాని ఆలయంలో ఆయా అమ్మవారి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు.


పెద్దమ్మ తల్లి ఆలయంలో హెూమం నిర్వహిస్తున్న దృశ్యం.


పెద్దమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం


సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన పెద్దమ్మ తల్లి


శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న జనసైనికులు

# పవన్ కళ్యాణ్ కోసం ప్రత్యేక పూజలు

**పామిడి, సెప్టెంబర్ 29:**
వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న జనసేనపార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలంటూ ఆపార్టీ శ్రేణులు సోమవారం పట్టణంలోని శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయడుతో కలిసి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషి అమోఘం అన్నారు. వీరిద్దరూ కలిసి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి భారత ప్రధానమంత్రి సహకారంతో ముందుకు సాగుతున్నారని ఈక్రమంలో పవన్ కళ్యాణ్ కు వైరల్ ఫీవర్ సోకటం బాధాకరం అని ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు షేక్షావలి, వడ్డే రాము కత్రిమల సుబ్బు, సతీష్, జమీర్, సూర్య, ఖాజా, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


అగాపే ఆశ్రమంలో అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

# అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి, సెప్టెంబర్ 29 :**
యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో సోమవారం దుబ్బల కరుణాకర్, భార్య పుష్పలత కుమారులు వినీత్ ,జస్విత్ వీరి కుటుంబము వారి చిన్న కుమారుడు జస్విత్ పుట్టినరోజు శుభ సందర్భంగా అగాపే ఆశ్రమంలోని వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారి చేతుల మీదుగా ఆశ్రమంలోని నిరాశ్రయులందరికి అన్నదానం చేశారు.వారి కుమారుని పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో భోజనాలు వడ్డించినందుకు వారు కూడా ఎంతో సంతోషించారు.ఇందు నిమిత్తమై ఆశ్రమఫౌండర్ బత్తల ప్రసాద్,ఆశ్రమంలోని వారంతా చిన్న కుమారున్ని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసి,వారి కుటుంబానికి అభినందనలు తెలిపారు.

# సరస్వతి దేవి అలంకారంలో వాసవీ మాత దర్శనం

**బెళుగుప్ప సెప్టెంబర్ 29 :**
బెళగుప్పలో వెలసిన శ్రీ వాసవీ మాత ( శ్రీ కన్యకా పరమేశ్వరి) అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. సోమవారం అమ్మవారి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం,మహిళా, యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ వాసవీ మాత అమ్మవారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు శ్రీ వాసవి మాత అమ్మవారిని చదువుల తల్లి శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో అలంకరించి, సామూహిక కుంకుమార్చన, అష్టోత్తర శతనామావళి, ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పూజా కార్యక్రమాలలో ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘం యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.


సరస్వతీ దేవి అలంకారంలో శ్రీ వాసవి మాత అమ్మవారు

# పార్టీ శ్రేణులను కాపాడుకోవటమే లక్ష్యంగా డిజిటల్ బుక్

## దౌర్జనాలకు పాల్పడుతున్న వారంతా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు .. వైసీపీ నేతలు పెమ్మక చెన్నకేశవరెడ్డి.. చుక్కలూరు దిలీప్‌రెడ్డి ..

**పామిడి, సెప్టెంబర్ 29:**
రెడ్ బుక్ రాజ్యాంగాన్ని పార్టీ శ్రేణులు, ప్రజలను కాపాడుకోవటమే లక్ష్యంగా వైసీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి డిజిటల్ బుక్ యాప్ రూపొందించారని ఆపార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చుక్కలూరు దిలీప్‌రెడ్డి పేర్కొన్నారు. వైసీపీ క్యూఆర్ కోడుతో రూపొందించిన డిజిటల్ బుక్ యాప్ ను సోమవారం ఆపార్టీ శ్రేణులతో కలిసి పెమ్మక చెన్నకేశవరెడ్డి, చుక్కలూరు దిలీప్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో వైసీపీ శ్రేణులపై పాలకుల దాడులు, దౌర్జన్యాలు అధికం అయ్యాయని రాబోయేది జగన్మోహనరెడ్డి ప్రభుత్వమే అని ఇప్పుడు దాడులు, దౌర్జ్యనాలకు పాల్పడుతున్న వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వంలో అన్యాయానికి గురవుతున్న వైసీపీ కార్యకర్తలు, ప్రజలను కాపాడేందుకు పార్టీ అధినేత జగన్మోహనరెడ్డి క్యూఆర్ కోడుతో డిజిటల్ బుక్ యాప్ ను రూపొందించటం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో వైసీపీ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి, ఉపాధ్యకులు సల్లావుద్దేన్, నాయకులు బెల్లాల రమణారెడ్డి, సాకే ఓబులేసు, జనార్ధనరెడ్డి, రామచంద్ర, ప్రసాద్, ఖాసీం, అబూ సాలేహ, కొడవండ్ల రామాంజనేయులు, సుధాకర్, నాగేష్, పుల్లయ్య, నరసింహ, అనుంపల్లి సర్పంచ్ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.


క్యూఆర్ కోడుతో రూపొందించిన డిజిటల్ బుక్ యాప్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైసీపీ నేతలు

# శ్రీ సరస్వతి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ తగ్గుపర్తమ్మ

**బెళుగుప్ప, సెప్టెంబర్ 29 :**
బెళుగుప్ప మండలం పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో కులువైన శ్రీ తగ్గుపర్తమ్మ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి . శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం 8వ రోజు శ్రీ తగ్గుపర్తమ్మ అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం ఉదయమే అర్చకులు రాంబాబు స్వామి ఆధ్వర్యంలో శ్రీ తగ్గుపర్తమ్మ అమ్మవారి మూల విరాట్ కు పంచామృతాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని సామూహిక కుంకుమార్చన, పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.


శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో శ్రీ తగుపర్తమ్మ అమ్మవారు

# పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర వస్తువులు పంపిణీ

## పంచాయతీ కార్యదర్శి వెంకటరాజు..

**యాడికి, సెప్టెంబర్ 29 :**
యాడికి మండల పరిధిలోని చందన గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి దసరా పండుగ సందర్భంగా సోమవారం పంచాయతీ కార్యదర్శి వెంకటరాజు. సర్పంచ్ నారాయణమ్మ చేతులు మీదుగా పంపిణీ చేశారు. చందన గ్రామంలోని పరిశుద్ధ కార్మికుల కు ప్రతి సంవత్సరం దసరా పండుగ సందర్భంగా ఈ సంవత్సరం కూడా సోమవారం పరిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర వస్తువులు యూనిఫాం,బట్టలు,సబ్బులు, కోకోనట్ ఆయిల్, షూస్, జెర్కిన్, హ్యాండ్ గ్లోవ్స్ మొదలుగునవి గ్రామ సర్పంచ్ నారాయణమ్మ , పంచాయతీ కార్యదర్శి వి.వెంకటరాజు గారి చేతులమీదుగా పారిశుధ్య సిబ్బందికి పంపిణీ జేశారు..



చందన పంచాయితీ సిబ్బందికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్న కార్యదర్శి వెంకటరాజు. సర్పంచ్ నారాయణమ్మ

# శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

## సరస్వతి దేవి అలంకారంలో శ్రీ గౌరీ దేవి అమ్మవారు..

**బెళుగుప్ప, సెప్టెంబర్ 29:**
బెళుగుప్ప లోని శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు.సోమవారం అర్చకులు చిరంజీవి స్వామి ఆధ్వర్యంలో శ్రీ మంజునాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు కలశాన్ని ఏర్పాటు చేసి గౌరీదేవి ని చదువుల తల్లి శ్రీ సరస్వతి దేవి అలంకారంలో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహిళలు సామూహిక కుంకుమార్చన, అష్టోత్తర శతనామావళి, లలితా సహస్రనామం, మహాశివపురాణం చదివారు. పూజలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణతో అలంకరించారు.


సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ గౌరీదేవి అమ్మవారు


నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో సామూహిక కుంకుమార్చన చేస్తున్న మహిళలు.
నవరాత్రి సందర్భంగా ముస్తాబైన శ్రీ మంజునాథ స్వామి ఆలయం

# శ్రీ సరస్వతి దేవి అలంకారంలో బూదిగుమ్మ శ్రీ పద్మావతి

**బెళుగుప్ప సెప్టెంబర్ 29:**
బెళుగుప్ప మండలం పరిధిలోని బూదిగుమ్మ శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా 7వ రోజు సోమవారం ఆలయం ప్రధాన అర్చకులు వాసుదేవరాయ స్వామి ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవీ నవరాత్రుల సందర్భంగా శ్రీ సరస్వతి దేవి అలంకారంలో శ్రీ పద్మావతి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.చదువు, మనసు, బుద్ధి, శరీరం, ఏది మనసులో తలుచుకుని ఏ పని తలపెట్టిన నిర్విఘ్నంగా నెరవేరాలని తల్లిని ప్రార్థిస్తూ, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సకల సంపదల ఐశ్వర్యములు సకల విద్యలు కలిగేలా పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు..

# శ్రీ సరస్వతి దేవి అలంకరణలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి


సరస్వతి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిస్తున్న కన్యకా పరమేశ్వరి అమ్మవారు

**యాడికి, సెప్టెంబర్ 29 :**
శరన్నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా యాడికి లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం, మెయిన్ బజార్ లో ఉన్న పెద్దమ్మ తల్లి అమ్మవారు, సంత మార్కెట్లో ఉన్న చౌడేశ్వరి దేవి ఆలయం, కోనరోడ్డులో ఉన్న చౌడేశ్వరి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైశ్యవీధిలో ఉన్న అమ్మవారిశాల లో సోమవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారు శ్రీ చండిక దేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం ఉదయం నుండే అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పాతకాలపు పూజ శ్రీ మహాగణపతి పూజ. దేవి అభిషేకం. రుద్రాభిషేకం. దీక్ష హెూమం. దుర్గా, హెూమం. నవగ్రహ జపాలు, సుందరకాండ పారాయణం. శ్రీ వాసవి దేవి సహస్ర కుంకుమార్చన, మహా మంగళహారతి, దీర్ఘ ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం సాయంత్రం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి కి పట్టు వస్త్రాలు బంగారు ఆభరణాలతో ప్రత్యేక రంగురంగు పూలతో అలంకరించి పదోషకాల పూజ శ్రీ సరస్వతి దేవి అష్టోత్తర శతనామ కుంకుమార్చన, అమ్మవారు పల్లకి సేవ. వేద పరణం. విశేష హారతులు. మహా మంగళ హారతి. దీర్ఘ ప్రసాదములు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ వారు భక్తుల ఆధ్వర్యంలో బిందె కలశం తలపై పెట్టుకుని అమ్మవారి శాల నుండి భాజా భజంత్రీలతో అమ్మవారి శాల నుండి రామాలయం వద్దకు వెళ్లి అక్కడ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం అనంతరం అక్కడనుండి తిరిగి అమ్మవారి శాల వద్ద వరకు వచ్చి అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అయితే భక్తులు భారీ సంఖ్యలోచేరి అమ్మవారిని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తిని చాటుకున్నారు.


శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారికి బిందె కళశాలతో ఊరేగిస్తున్న దృశ్యం


ప్రత్యేక అలంకరణలో శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి చదువుల తల్లి సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ పద్మావతి అమ్మవారు



కోటి బాబును పరామర్శిస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్

# కోటిబాబుకు మంత్రి పరామర్శ

**త్వరగా కోలుకుని ప్రజల్లోకి రావాలని ఆకాంక్ష..**

**బత్తలపల్లి, సెప్టెంబర్ 29:**
ఆంధ్రప్రదేశ్ కురబ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోటి సూర్యప్రకాశ్ బాబును రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పరామర్శించారు. బీజేపీ నేతల బృందంతో కలిసి సోమవారం బత్తలపల్లి మండల కేంద్రములోని కోటి బాబు స్వగృహానికి వెళ్లిన మంత్రి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.గత రెండు నెలలుగా అనారోగ్యంతో విశ్రాంతిలో ఉన్న కోటి బాబు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన సతీమణి, జడ్పిటిసి సభ్యురాలు కోటి సుధతో కూడా మాట్లాడి, కుటుంబానికి మనోబలాన్ని అందించారు. పార్టీకి సేవలందించిన కోటి బాబు ప్రజల్లో అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. మంత్రి తో పాటు బీజేపీ నాయకులు సందిరెడ్డి శ్రీనివాసులు, ఆకులేటి వీరనారప్ప తదితరులు పాల్గొన్నారు.



ఏపిఎం ముత్యాలప్పకు వినతి పత్రం అందజేస్తున్న విఓఎలు

# విఓఎల సమస్యలు పరిష్కరించండి

**ఏపిఎం ముత్యాలప్పకు వినతి..**

**అమరాపురం, సెప్టెంబర్ 29:**
మండలంలో విఓఎలుగా పనిచేస్తున్న తమ సమస్యలను పరిష్కరించాలని ఏపిఎం ముత్యాలప్పకు వినతి పత్రం అందజేశారు. అక్టోబర్ 1 నుండి 5జి మొబైల్ ఇచ్చేవరకు ఆన్లైన్ ద్వారా పనులు చేయలేమని విఓఎలుగా వివరించారు. అక్టోబర్ 1 నుంచి విధులకు ఆటంకం కల్పిస్తామని,వేతనాలు ప్రతి నెల చెల్లించాలని, ఆన్లైన్ పని భారం తగ్గించాలి కనీస వేతనాలు చెల్లించాలి. హే ఆర్ పాలసీ అమలు చేయాలి. అర్హులైన వారికి సి. సి లు గా ప్రమోషన్ కల్పించాలని 2 సంవత్సరాలు ఇన్సెంటివ్ ఇవ్వాలి రాజకీయ వేదింపులు ఆపాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో విఓఎలు పద్మావతి, మంజుల, నాగరాజు తదితరులు వున్నారు.

# స్మార్ట్ బియ్యం కార్డులతో సేవలు సులభతరం

**మండల టిడిపి నాయకులు..**

**అగళి, సెప్టెంబర్ 29:**
మండల పరిధిలోని ముత్తేపల్లి గ్రామంలో డిజిటల్ బియ్యం కార్డులను సీనియర్ నాయకుడు గురునాథ్ ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గురునాథ్ మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులతో సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. పేదలకు ఇచ్చే చౌక బియ్యం తదితర సరుకుల అక్రమాలను అడ్డుకట్ట వేయడానికే గతంలో ఉన్న కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారని అన్నారు.ప్రభుత్వం చౌక ధాన్యపు డిపోల వద్ద స్మార్ట్ కార్డులను చూపించి నిత్యవసర సరుకులను తీసుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు స్మార్ట్ కార్డ్ లబ్ధిదారులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న నాయకులు

# సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణకు ఘన సన్మానం

**నంబులపూలకుంట, సెప్టెంబర్ 29:**
అనంతపురం మాజీ శాసనసభ్యులు రామకృష్ణ సిపిఐ జాతీయ కార్యదర్శి గా ఎన్నికైన సందర్భంగా పుట్టపర్తిలో సోమవారం ఎస్టియు శ్రీ సత్యసాయి జిల్లా శాఖ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి మాట్లాడుతూ పీడిత ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేసి నేడు జాతీయ కార్యదర్శి గా ఎన్నిక కావడం మంచి శుభ పరిణామమన్నారు. ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యలపై జాతీయ స్థాయిలో అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు గజ్జల హరిప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోనంకి చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్, జిల్లా ఆర్థిక కార్యదర్శి గోపాల్ నాయక్, జిల్లా కౌన్సిలర్స్ రవిచంద్ర, వెంగమనాయుడు, సంపత్ కుమార్, మండల నాయకులు శివయ్య, కిష్టప్ప మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణను సన్మానిస్తున్న ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి, నాయకులు

# పేదలకు సేవలు అందిస్తున్న ఆర్డీటీని కాపాడాలి

**ఆర్డిటి జిల్లాకు గొప్ప వరం..**
**ఎఫ్సీఆర్ఏ రెన్యువల్‌ను అడ్డుకోవడం విచారకరం..**
**సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ..**

**బత్తలపల్లి, సెప్టెంబర్ 29:**
దశాబ్దాల పాటు గ్రామీణ ప్రజల అభివృద్ధికి, బలహీనవర్గాల సుస్థిర జీవితానికి ఆశాజ్యోతిగా నిలచిన రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి) సంస్థకు సంబంధించిన ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ రెన్యువల్‌ను కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవడాన్ని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. మతపిచ్చితో కేంద్రం వ్యవహరిస్తోందని అన్నారు. బత్తలపల్లి మండలంలోని ఆర్డిటి హాస్పిటల్‌ను సోమవారం సందర్శించిన అనంతరం, మీడియా ప్రతినిధులతో సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ... భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలిదశకంలోనే, 1952లో ఫాదర్ విన్సెంట్ పెర్రర్ మహారాష్ట్రలోని మన్మాడ్‌కు వచ్చారని, ఆ తర్వాత 1969లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాకు వచ్చారని గుర్తు చేశారు. అప్పటినుండి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విద్య, వైద్యం, పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ఆర్డిటి అందిస్తున్న సేవలను ఎప్పటికీ మర్చిపోలేమన్నారు.



ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ

ముఖ్యంగా కరోనా సమయంలో ప్రైవేటు ఆసుపత్రుల కంటే దీటుగా ఆర్డిటి వైద్య సేవలు అందించింది. ఆసుపత్రిలో చేరితే కచ్చితంగా బ్రతికి ఇంటికి వస్తారనే నమ్మకం ప్రజల్లో ఉందని, ఇటువంటి సంస్థకు విదేశీ నిధులు రాకుండా అడ్డుకోవడం బాధాకరమని అన్నారు. తాను హాస్పిటల్‌ను సందర్శించినప్పుడు రెండు జిల్లాల నుంచి ప్రజలు వైద్య సేవ కోసం తండోపతండాలుగా రావడం గమనించానని చెప్పారు. ఆర్డిటిపై జరుగుతున్న కుట్రలు అత్యంత విచారమని ఎఫ్సీఆర్ఏ లైసెన్స్ రద్దు నకిలీ ఆరోపణలు, మతమార్పిడి పేరిట వ్యాపిస్తున్న తప్పుడు ప్రచారం ఆర్డిటి గ్రామీణ ప్రాంతాల్లో ఆసుపత్రులు,మొబైల్ హెల్త్ యూనిట్లు, దివ్యాంగులకు ఆపరేషన్లు,విద్యా పాఠశాలలు,హాస్టల్లో దివ్యాంగులకు ప్రత్యేక విద్యా పథకాలు, మహిళా సంఘాలు ఉపాధి కార్యక్రమాలు, స్వయం ఉపాధి నిధులు, రైతులకు సహకారం, కుల,మత, వర్గ భేదం లేకుండా సేవలు, ఇది భారత రాజ్యాంగ సిద్ధాంతాలకే అంకితభావం సేవా రంగాన్ని రాజకీయంగా వాడుకునేవారు నిస్వార్ధంగా పనిచేసే సంస్థలను భయపెడుతున్నారన్నారు. ముఖ్యంగా మతమార్పిడి ఆరోపణలు అవాస్తవం, మత పిచ్చి తలకెక్కిన మూరు?డు ప్రధానిగా ఉన్నారని పరోక్షంగా విమర్శించారు. ఇక్కడే తాను విద్యాభ్యాసం చేసినప్పుడు, ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు కూడా ఆర్డిటి సంస్థ ఏనాడూ మత మార్పిడులకు పాల్పడలేదని, అటువంటి దుశ్చర్యకు పాల్పడలేదని రామకృష్ణ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.
ఎఫ్సీఆర్ఏ నిధులను అడ్డుకోవడాన్ని రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు ఖండిస్తున్నాయని తెలిపారు. బీజేపీ ఎమ్మెల్యే ధర్మవరం సత్యకుమార్ కూడా సేవలు కొనసాగించాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు.అయితే, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్కు సీపీఐ పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నామని, ఎఫ్సిఆర్ఏ నిధులు అడ్డుకోవడాన్ని ఖండిస్తూ, ఆర్డిటి ను టార్గెట్ చేయడం వెనుక ఉన్న కుట్రలను ఎత్తు చూపే బాధ్యత సిపిఐ పార్టీ తీసుకుంటుందని, మనం మౌనంగా ఉంటే రేపటి సేవ ఉద్యమాలన్నీ శబ్దం కోల్పోతాయని,రాబోయే రోజుల్లో పోరాటాలకు సిద్ధంగా ఉంటామని రామకృష్ణ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్, జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, చేతి వృత్తుదారుల రాష్ట్ర అధ్యక్షులు జింక చలపతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, మహిళా సమాఖ్య లీడర్స్ లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**తెదేపా నాయకులు..**

**తనకల్లు, సెప్టెంబర్ 29:**
తనకల్లు మండల కేంద్రంలోని చౌకదాన్యపు డిపో6 నందు తెదేపా కన్వీనర్ తొట్ల రెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు అదేవిధంగా మండలం పరిధిలోని పలు రేషన్ షాపుల్లో ఆయా గ్రామాల నాయకులు స్మార్ట్ కార్డులు పంపిణీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలసముద్రం పంచాయతీలో షాప్ నెంబర్ 217 లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆపార్టీ కన్వీనర్ తొట్ల రెడ్డి శేఖర్ రెడ్డి శంకర్ నాయుడు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సోంపాలెం నాగభూషణ మాట్లాడుతూ రాష్ట్రంలో 2024లో రాష్ట్ర ప్రజలు మహాకూటమి ప్రభుత్వానికి అధికారమిచ్చారని కాబట్టి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలకు మంచి చేయాలనే సంకల్పం తో రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి లబ్ధిదారులకు లబ్ది చేకూరేలా చేపట్టిందన్నారు. ఇప్పటికే ప్రతి పంచాయతీకి సిసి రోడ్లు, తారు రోడ్ల నిర్మాణం పనులు చేపట్టిందన్నారు. సిజి ప్రాజెక్టు కింద 30 లక్షల రూపాయలతో కాలువ పనులు తో పాటు మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్ చేపట్టారన్నారు. మండల ప్రజలు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేవారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు



స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

# నేడు మహిషాసుర మర్ధిని, రక్త బీజాసుర వధ నాటక ప్రదర్శన

**ఎంపిటిసి హనుమంతరయప్ప..**

**అమరాపురం, సెప్టెంబర్ 29:**
అమరాపురం శ్రీ చోళమాంబ దేవి ఆలయంలో దసరా వేడుకలు సందర్భంగా మంగళవారం రాత్రి శ్రీ దేవి మహత్యం పౌరాణిక నాటక ప్రదర్శించనున్నట్లు ఎంపిటిసి హనుమంతరయప్ప పేర్కొన్నారు. ఈ నాటికకు అధిక సంఖ్యలో కళాకారులు తరలి రావాలని ఆయన కోరారు . తాను మహిషాసుర పాత్రను పోషిస్తూన్నట్లు ఆయన తెలిపారు.



# శ్రీ బుచ్చమ్మ ఆలయ నిర్మాణానికి రూ. 20 వేలు విరాళం

**బత్తలపల్లి, సెప్టెంబర్ 29:**
బత్తలపల్లి మండలం గంటాపురం గ్రామం సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ బుచ్చమ్మ దేవత ఆలయం నిర్మాణానికి బత్తలపల్లికి చెందిన దాత వెంకటనాయుడు రూ. 20,000 విరాళాన్ని అందజేశారు.సోమవారం, ఆయన ఆలయ కమిటీ సభ్యులు నెట్టెం రామకృష్ణ, నెట్టెం మల్లికార్జునలకు ఈ విరాళం నగదును అందజేశారు. ఈ సందర్భంగా వెంకటనాయుడు మాట్లాడుతూ, అమ్మవారి ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు వెంకటనాయుడు దాతృత్వాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు




ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేస్తున్న దాత వెంకట నాయుడు

# సరస్వతి దేవి అలంకరణలో దుర్గమ్మ దర్శనం

**బత్తలపల్లిలో భక్త జనసందోహం..**

**బత్తలపల్లి, సెప్టెంబర్ 29:**
దసరా మహోత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల శరన్నవరాత్రులలో అత్యంత విశిష్టమైన ఎనిమిదవ రోజు, మూలా నక్షత్రం పర్వదినం సందర్భంగా దుర్గామాత సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. సోమవారం, మండల కేంద్రమైన బత్తలపల్లిలోని శ్రీ లలితా త్రిపుర సుందరీ సమేత ఓంకారేశ్వరుని ఆలయంతో పాటు, ధర్మవరం వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన కొలువుదీరిన దుర్గామాత మండపంలో, అనంతసాగరం గ్రామంలోని కొల్లాపురమ్మ, రామాపురంలో కొలువుదీరిన అమ్మవారు సరస్వతి దేవి రూపంలో అలంకరింపబడ్డారు.వేద పండితులు మంజునాథశర్మ అమ్మవారిని తెల్లటి వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం, సాయంకాలం వేళల్లో మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. పలువురు భక్తులు అమ్మవారి అలంకరణకు పూజా సామాగ్రిని, విరాళాలను అందజేశారు. దసరా ఉత్సవాల సందర్భంగా మండల వ్యాప్తంగా అమ్మవారి ఆలయాలు విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా వెలుగొందుతున్నాయి.బత్తలపల్లి కూడలి నుండి అమ్మవారి మండపం వరకు చేసిన విద్యుత్ దీపాల అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ పూజా కార్యక్రమాల్లో దుర్గామాత కమిటీ సభ్యులు జక్కంపూడి వెంకటేశ్వరచౌదరి, జొన్నగడ్డల రంగానాయుడు, జాంపుల భాస్కర్, చల్లా ఓబులనాయుడు తదితరులు పాల్గొన్నారు.



సరస్వతి దేవిగా శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అమ్మవారు
సరస్వతి దేవిగా అమ్మవారు

# అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ఫ్యాప్టో పోరుబాట

**నంబులపూలకుంట, సెప్టెంబర్ 29:**
రాష్ట్రంలోని 12 లక్షల మంది ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్ల అపరిష్కృత సమస్యల పరిష్కారం కొరకు అక్టోబర్ 7న విజయవాడ ధర్నా చౌక్ నందు ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు ఫ్యాప్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లు రఘునాథ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు సన్నాహక సమావేశం శ్రీ సత్య సాయి జిల్లా ఫ్యాప్టో చైర్మన్ గజ్జల హరి ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన శ్రీ సత్య సాయి జిల్లా , కొత్తచెరువు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, కొత్తచెరువు నందు జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఫ్యాప్టో రాష్ట్ర పరిశీలకులు మల్లు రఘునాథ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయడం, మెరుగైన పిఆర్సి, మధ్యంతర భృతి మంజూరు, సి.పి.ఎస్ రద్దు, ఆర్థిక బకాయిల చెల్లింపు, పెన్షనర్లకు కార్పొరేషన్ ఏర్పాటు వంటి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 16 నెలలు పూర్తయినా ఏ ఒక్క హామీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం నిర్లిప్త ధోరణితో ఉందన్నారు. ప్రజల సంక్షేమంతో పాటు ఉద్యోగుల సంక్షేమం చూడడం కూడా ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు చెల్లించవలసిన దాదాపు 30 వేల కోట్ల ఆర్థిక బకాయిల చెల్లింపుపై ప్రభుత్వం రోడ్ మ్యాప్ ప్రకటించాలని కోరినప్పటికీ ఇంతవరకు అరకొర కేటాయింపులు మాత్రమే చేశారన్నారు. సిపిఎస్ ఉద్యోగులకు మెరుగైన పెన్షన్ విధానం అమలు చేస్తామని హామీ ఇచ్చి కనీసం చర్చించే పరిస్థితి కూడా లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ మెమో 57 మేరకు 16 రాష్ట్రాలలో ఉద్యోగులకు పాత పెన్షన్ వర్తింపచేస్తుండగా మన రాష్ట్రంలో 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు మరియు ఇతర ఉద్యోగులకు పాత పెన్షన్ వర్తింపుపై నిర్ణయం ప్రకటించలేదన్నారు. పదవీ విరమణ చేసిన మరుసటి రోజున ఉద్యోగులకు చెల్లించవలసిన గ్రాట్యూటీ, కమ్యూటేషన్, ఈ.ఎల్ ఎన్కాష్మెంట్ తదితర పెన్షన్ సౌలభ్యాలను కూడా ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. ఉపాధ్యాయులను గుడ్లు, చిక్కిలు, మొక్కల పెంపకం వంటి సమాచారం పంపే వ్యక్తిగా పరిగణిస్తోందన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయలు హెల్త్ కార్డుల కోసం చెల్లిస్తున్నప్పటికీ ఏమాత్రం ప్రయోజనకరంగా లేదన్నారు. విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్ ఆదర్శవంతంగా ఉండాలని చెబుతున్న అందుకు అనుగుణంగా చర్యలు మాత్రం లేవన్నారు. ప్లస్ టూ పాఠశాలల్లో సగానికి పైగా ఉపాధ్యాయుల కొరత ఉందన్నారు. వెంటనే ప్లస్ టు పాఠశాలల్లో ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ విద్యారంగంపై ప్రయోగాలు మాని ఉపాధ్యాయ సంఘాలు, విద్యావేత్తలతో చర్చించి ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పురపాలక ఉపాధ్యాయులకు జిపిఎఫ్ సౌకర్యము, అర్బన్ ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలని కోరారు. పురపాలక పరిధిలో కొత్తగా ఏర్పడిన కాలనీలలో నూతన పాఠశాలలను ఏర్పాటు చేయాలని కోరారు. గురుకుల, ఆదర్శ,1998,2008 డీఎస్సీ ఎంటీఎస్ టీచర్ల పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు ఎం.టి.ఎస్ అమలుపై అనేక ఉత్తర్వులు ఉన్నప్పటికీ వారికి అరకొర వేతనాలు చెల్లిస్తూ వెట్టి చాకిరీ చేపిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వెంటనే ఎంటీఎస్ ను అమలు చేయాలని కోరారు. జిల్లా పరిషత్, ఎయిడెడ్ ఉపాధ్యాయుల కారుణ్య నియామకాల పరంగా అసంబద్ధమైన ఉత్తరులను సవరించి కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలన్నారు. అంతర్ జిల్లా బదిలీలలో స్పౌజ్ క్యాటగిరీ కింద దరఖాస్తు చేసుకున్న వారందరికీ బదిలీ అవకాశం కల్పించాలని కోరారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపకపోవడంతో ఎంఈఓ, డిప్యూటీ ఈవో డైట్ లెక్చరర్, జేఎల్ పోస్టు భర్తీ కాక పర్యవేక్షణ లోపంతో నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. తెలుగు రాష్ట్రంలో తెలుగు మాధ్యమం లేకపోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధ్యాయ సంఘాలతో విద్యా రంగ, ఆర్థిక సమస్యలపై చర్చించి పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. సమావేశంలో ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు ఆర్.చంద్ర, బడా హరిప్రసాద్ రెడ్డి, షమిఉల్లా, జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి గోపాల్,ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, గోపాల్ నాయక్,పి డి అసోసియేషన్ రామకృష్ణ ,ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాధవ్, రామకృష్ణ, లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఫ్యాప్టో జిల్లా పరిశీలకులు మల్లు రఘునాథ్ రెడ్డి




ఫ్యాప్టో ధర్నా పోస్టర్, కరపత్రాలు విడుదల చేస్తున్న ఫ్యాప్టో నాయకులు




చిన్నతుంబళంలో స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్న సొసైటీ ఛైర్మన్ కందనాతి నరసప్ప , టీడీపీ గ్రామ అధ్యక్షులు వీరేష్ గౌడ్

# రేషన్ సరఫరాలో సంస్కరణలో భాగమే స్మార్ట్ కార్డులు

**పెద్దకడబూరు, సెప్టెంబర్ 29 :**
రేషన్ సరఫరాలో సంస్కరణలో భాగమే ముఖ్యమంత్రి చంద్రబాబు స్మార్ట్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టారని చిన్నతుంబళం గ్రామ సొసైటీ ఛైర్మన్ కందనాతి నరసప్ప, టీడీపీ గ్రామ అధ్యక్షులు వీరేష్ గౌడ్, హెచ్ మురవణి టీడీపీ గ్రామ అధ్యక్షులు, సాగునీటి సంఘం అధ్యక్షులు సత్యన్న గౌడ్ స్పష్టం చేశారు. సోమవారం పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం, హెచ్ మురవణి గ్రామాలలో సచివాలయ సిబ్బందితో కలిసి కార్డుదారులకు స్మార్ట్ కార్డుల పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు రేషన్ సరఫరాలో మరిన్ని సేవలను కార్డుదారులకు అందించడానికి సీఎం చంద్రబాబు స్మార్ట్ కార్డులను అమలులోకి తెచ్చారన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రేషన్ పంపిణీలో అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి స్మార్ట్ కార్డులు ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ స్మార్ట్ కార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.
కార్డుదారులందరూ స్మార్ట్ కార్డులను పొంది వాటి ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సిద్ధం గౌడ్, నరసింహులు, నాగప్ప, మదిరి చంద్ర, నాగరాజు, మహేష్, సుకుమార్, చంద్రశేఖర్, రామాంజనేయులు, బద్రి, మాల రవి, హెచ్ మురవణి నాయకులు శివ, సొంటెన్న, జనార్దన్, చిలక నరశింహులు, రామకృష్ణ, మాల ఉసేని, మాల నరసప్ప తదితరులు పాల్గొన్నారు.




హెచ్ మురవణిలో స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

# ఏడాదికి ఒకసారి కాటాలకు ముద్రికలు తప్పనిసరి

## తూనికలు కొలతల ఇన్‌స్పెక్టర్ శంకర్ ..

**పెద్దకడబూరు, సెప్టెంబర్ 29 :**
ఏడాది ఒకసారి కాటాలకు ముద్రికలు తప్పనిసరిగా వేయించుకోవాలని ఆదోని బ్రాంచ్ తూనికలు కొలతల ఇన్ స్పెక్టర్ శంకర్ స్పష్టం చేశారు. సోమవారం పెద్దకడబూరులోని మండల తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న రేషన్ దుకాణాల కాటాలను పరిశీలించి ముద్రికలు వేశారు. ఈ సందర్భంగా ఇన్ స్పెక్టర్ శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాటాలను ప్రతి ఏడాది పరిశీలన చేసి ముద్రికలు వేయడం జరుగుతుందని వెల్లడించారు. ఇందులో భాగంగానే పెద్దకడబూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని రేషన్ దుకాణాల కాటాలకు ముద్రికలు వేశామన్నారు. ముద్రికలు లేకుండా వస్తువులను తూనికలు వేయకూడదన్నారు. కావున రేషన్ డీలర్లు అందరూ తమ కాటాలకు ముద్రికలు వేయించుకోవాలని సూచించారు. ఒకవేళ ముద్రికలు లేకుండా రేషన్ దుకాణాల్లో వాడి తనిఖీల్లో పట్టుబడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.




రేషన్ దుకాణాల కాటాలకు ముద్రికలు వేస్తున్న ఇన్‌స్పెక్టర్ శంకర్. రేషన్ దుకాణాల కాటాలను పరిశీలిస్తున్న దృశ్యం

# ప్రజల కొనుగోలు శక్తి పెంచుతున్న చంద్రబాబు

## జీఎస్టీ తగ్గింపు ద్వారా సామాన్య ప్రజలకు ఎంతో మేలు.. తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ ..

**కౌతాళం, సెప్టెంబర్ 29:**
మండలంలోని వల్లూరు గ్రామంలో ప్రజలకు జీఎస్టీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి నాయకత్వంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న జీఎస్టీ తగ్గింపు ద్వారా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపి, తద్వారా వారి కొనుగోలు శక్తి పెరిగేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని కొనియారు. జీఎస్టీ రేట్ల తగ్గింపుతోనే దేశ ఆర్థిక వ్యవస్థలో ఒక కొత్త ఉత్సాహం ఉరకులు వేస్తుందని అన్నారు. జీఎస్టీ రేట్లు తగ్గిన తొలి రోజునే సెప్టెంబర్ 22వ తేదీన ఏకంగా 11 లక్షల కోట్లు విలువైన డిజిటల్ లావాదేవీలు నమోదయాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఒక వైపు జీఎస్టీ తగ్గింపుతో ధరలు దిగిరావడంతో సామాన్య ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ యూనిట్ కు 13 పైసలు చొప్పున వెనక్కి ఇచ్చేందుకు నిర్ణయించి, నవంబర్ నుంచి వచ్చే ఏడాది అక్టోబర్ వరకు నెలవారి బిల్లుల్లో సర్దుబాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ప్రజలపై విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గిస్తామని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకి ఇచ్చిన మాటని నిలబెట్టుకున్నందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామని తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ తెలిపారు. జిఎస్టి ద్వారా ప్రతి సామాన్యులకు ఎంతో మేలు జరగడం చాలా సంతోషమని అడివప్ప గౌడ్ తెలిపారు. అనంతరం గ్రామంలో మహిళలకు అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీ.సీ. ప్రసన్న, విబికే గురుస్వామి, మరియు మహిళలు పాల్గొన్నారు.



జీఎస్టీపై అవగాహన కార్యక్రమానికి హాజరైన అడివప్ప గౌడ్



జీఎస్టీపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# మల్కాపురంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనగేశ్వర్ రెడ్డి పర్యటన

**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 29:**
ఎమ్మిగనూరు మండలం మల్కాపురం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులతో పాటు సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ ప్రతులను పంపిణీ చేశారు. అనంతరం గ్రామ పరిసరాలను సందర్శించి ప్రజలతో సమావేశమయ్యారు. డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




మల్కాపురం గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి




మల్కాపురం గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

# మహాగౌరీ అలంకారంలో భ్రమరాంబ

## నంది వాహనంపై శివపార్వతులు ..

**శ్రీశైలం, సెప్టెంబర్ 29:**
శ్రీశైలం మహా క్షేత్రంలో దసరా మహోత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు శ్రీ భ్రమరాంబ దేవి అమ్మవారి మహా గౌరీ అలంకారంలో శివపార్వతులు నంది వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. దసరా మహోత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకస్వాములు ఉత్సవ పూజలను ఆగమానుసారంగా నిర్వహించారు .సాయంకాలంఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి పలురకాల పుష్పాలతో నూతన వస్త్రాలతో అలంకరింపజేయించి మహా మంగళారతులు ఇచ్చి అలంకరణ పూజలు అర్చక స్వాములు పూర్తి చేశారు. మంగళ వాయిద్యాలు నడుమ స్వామి అమ్మ వాళ్ళ ఉత్సవమూర్తులను గ్రామోత్సవానికి తోడుకొని వచ్చారు .ఈ గ్రామోత్సవం శ్రీశైల పురవీధుల్లో ఎంతో వైభవంగా ముందుకు సాగింది. భక్తులు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను చూసి ఆధ్యాత్మిక భావనకు లోనై అమ్మవార్లకు అడుగడుగునా కర్పూర హారతులతో నీరాజనాలు పలికారు. ఈ విశేష కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి ఎం. శ్రీనివాసరావు దంపతులు ఆలయ అర్చక వేద పండితులు. అధికారులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



మహాగౌరీ అలంకారంలో భ్రమరాంబ






ఉత్సవమూర్తు లకు పూజలు చేస్తున్న అర్చక స్వాములు




కళాకారుల ప్రదర్శన



పూలతో ఆలయం అలంకరణ. పూజల్లో పాల్గొన్న



కార్యనిర్వహణ అధికారి ఎం. శ్రీనివాసరావు దంపతులు

# శ్రీశైలంలో భక్తుల రద్దీ

**శ్రీశైలం, సెప్టెంబర్ 29:**
శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వాళ్లను దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలం తరలివచ్చారు. పవిత్ర పాతాళ గంగలో పుణ్యస్నానాలు ఆచరించి భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకునేందుకు వేకువ జాము నుండే క్యూ లైన్‌లో వేచి ఉన్నారు. భక్తుల రద్దీకి అనుకూలంగా ఆలయ అధికారులు ఆలయ వేళలో మార్పులు చేశారు. సుమారు 50 వేలకు మంది పైగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారని అంచనా.



క్యూ లైన్ లో వేచి ఉన్న భక్తులు



స్వామి అమ్మవాళ్ళను దర్శించుకునేందుకు క్యూ లైన్ లో వేచి ఉన్న భక్తులు



శ్రీ వేదమాత గాయత్రీ దేవి, శివ కోటిలో అమ్మవారు, ఉమానగర్‌లో అమ్మవారు, శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి శ్రీ సరస్వతి దేవి అలంకారం, చాముండేశ్వరి ఆలయంలో అమ్మవారు, శంకరమఠంలో అమ్మవారు

# శ్రీ సర్వసతీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

**పామిడి సెప్టెంబర్ 29:**
శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో బాగంగా సోమవారం శ్రీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారు శ్రీ సర్వసతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాల్లో మూల నక్షత్రం రోజున అమ్మవారిని శ్రీ సర్వసతీదేవిగా అలంకరణ చేయటం ఆనవాయితీ కాగా కళలకు, సంగీతనికి, జ్ఞానప్రసాదానికి అధిదేవత శ్రీ సర్వసతీదేవిని సంవత్సరానికి ఒకరోజు ఇలా ఘనంగా పూజిస్తారని ఆర్యవైశ్యసంఘం, మహిళ మండలి వారు తెలిపారు. శ్రీ సర్వసతీదేవి అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారిని దర్శించుకున్న భక్తులు అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. రాత్రి చిన్నారుల చేత నవదుర్గల ఆవిర్భావం నృత్య ప్రదర్శన జరిపారు.



శ్రీ సర్వసతీదేవిగా దర్శనమిస్తున్న శ్రీ కన్యకాపరమేశ్వరీ

## సరస్వతి దేవి అలంకరణలో సాక్షాత్కరించిన అమ్మవారు ..

**అనంతపురం కల్చరల్ , సెప్టెంబర్ 29:**
శ్రీ శృంగేరి శారదా శంకర మఠంలో శారదా పరమేశ్వరి వీణా సరస్వతి అలంకరణతో భక్తులు కు సాక్షాత్కరించారు. యాగశాలలో వేద పండితులు కలశ పూజ, రుద్రాభిషేకం, గణపతి అథర్వశీర్ష హెూమం21 సార్లు, సరస్వతి హెూమం, పూర్ణాహుతి,మహా మంగళహారతి, ప్రసాద వితరణ,



శంకరమఠం అక్షరాభ్యాసం చేస్తున్న చిన్నారులు

# విద్యాదాయిని నమోస్తుతే..

సువాసినులు లలిత సహస్రనామ పారాయణం చేసారు. సప్తమి తిథి మూల నక్షత్రం సందర్భంగా పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. సాయంత్రం ఊంజల్ సేవ, రథోత్సవం కన్నుల పండుగ సాగింది. శివబాల యోగి మహరాజ్ వారి ఆశ్రమంలో శ్రీ అనంతేశ్వర స్వామి వారి దేవస్థానం అనంతేశ్వర స్వామివారికి పంచామృత సహిత ఏకవార రుద్రాభిషేకం, పుష్పార్చన, మహా మంగళహారతి తదుపరి తీర్థ ప్రసాద వినియోగం జరిగినది మరియు సాయంత్రం అనంతేశ్వరి దేవి సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చింది అనంతరం కుంకుమార్చన మహా మంగళహారతి ప్రసాద వినియోగం జరిగింది. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులందరూ పాల్గొన్నారు. హెచ్ ఎల్ సి కాలనీ శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో శ్రీ సరస్వతి దేవి అలంకారంలో దర్శనం ఇచ్చారు. తపోవనం శ్రీ వేద



గాయత్రీ దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ వేద గాయత్రి అమ్మవారు మూలా నక్షత్రం పురస్కరించుకొని శ్రీ సరస్వతి దేవి అలంకారంతో భక్తులను దర్శనమిచ్చారు. మూలా నక్షత్రం సందర్భంగా దేవాలయము నందు విశేషముగా 30 మంది చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమము నిర్వహించారు ఉదయం పది గంటల నుండి లక్ష్మీ గణపతి మూల మంత్ర హెూమము సరస్వతి మేధాసూక్త రుద్రస్వాహాకార ధన్వంతరి మృత్యుంజయ హెూమములు మరియు పూర్ణాహుతి చేశారు. ఉమానగర్.లోని.శ్రీ రేణుక యల్లమ్మ దేవాలయంల& సరస్వతి అలంకరణ భక్తుల భక్తులను కరుణించారు. శివకోటి దేవస్థానంలో శ్రీ లలితా శివకామేశ్వరి దేవి సమేత శ్రీ శివ కామేశ్వర స్వామి. శ్రీ మండపంలో సరస్వతి దేవిగా దర్శనం ఇచ్చారు. శ్రీ చాముండేశ్వరి ఆలయంలో అమ్మవారు సరస్వతి గా సాక్షాత్కరించారు.



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న కమిషనర్ జబ్బర్మియా

## శ్రీ మంజునాథ స్వామి ఆలయ అభివృద్ధికి 1 లక్ష 200 రూపాయల వితరణ.. వెంకటేశులుకు సన్మానం..

**బెళుగుప్ప, సెప్టెంబర్ 29:**
బెళుగుప్పకు చెందిన విశ్రాంతి తెలుగు పండితులు రాచర్ల వెంకటేశులు శ్రీ మంజునాథ స్వామి ఆలయ అభివృద్ధికి 1 లక్ష 200 రూపాయలను దాతృత్వంతో వితరణ చేశారు. సోమవారం శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు దాత రాచర్ల వెంకటేశులు 1 లక్ష 200 రూపాయలను వితరణ చేస్తూ ప్రతి సంవత్సరం ఆలయంలో జరిగే స్వామి వారి వార్షికోత్సవం పూజల రోజున అన్న ప్రసాద వితరణకు ఆ డబ్బును వినియోగించాలని కమిటీ సభ్యులకు అందజేశారు. అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాచర్ల వెంకటేశు లకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం రాచర్ల వెంకటేశులకు

## విశ్రాంత తెలుగు పండితులు రాచర్ల వెంకటేశులు దాతృత్వం..

పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాచర్ల వెంకటేశులు మాట్లాడుతూ తాను బెళుగుప్ప లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శివాలయం వద్ద ఆర్డిటి సహకారంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు, ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలకు తమ వంతు సహాయాన్ని అందించానని గుర్తు చేశారు. అందులో భాగంగానే శ్రీ మంజునాథ స్వామి ఆలయ అభివృద్ధికి తమ వంతుగా దాతృత్వాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



దాత విశ్రాంత తెలుగు పండితులు రాచర్ల వెంకటేశులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ అభివృద్ధి సభ్యులు

# జీఎస్టీ తగ్గింపుపై అవగాహన సదస్సు

**కమిషనర్ బి.జబ్బార్ మియా..**
**గుత్తి, సెప్టెంబర్ 29:**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" లో భాగంగా గుత్తి మునిసిపల్ కౌన్సిల్ హాలు యందు మెప్మా అధికారులు, సచివాలయ సిబ్బంది, ఆర్.పి లు, మహిళా సంఘాల సభ్యుల సమక్షంలో జిఎస్టి తగ్గింపు , పొందే లబ్ది గురించి అవగాహన కార్యక్రమము ఏర్పాటు చేశామని మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా తెలియజేశారు. ఈ జీఎస్టీ తగ్గింపు కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి లబ్ది చేకూరుతుందని తెలిపారు. కావున పట్టణ ప్రజలకు ఈ విషయమును మహిళా సంఘాల యందు ఆర్.పి లు సమావేశాలు నిర్వహించిప్పుడు అవగాహన నిమిత్తం తెలియజేయాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది తన రోజువారీ కార్యక్రమాలతో పాటు ఈ అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈరోజు నుండి ప్రజల నుండి సూపర్ %+రూ% – సూపర్ సేవింగ్స్" లబ్ధికి దరఖాస్తులను ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసే ప్రక్రియను సచివాలయాల యందు ప్రారంభించాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ , ప్రతి రోజు సమీక్షిస్తున్నందున ప్రతి సచివాలయం యందు ఈ ప్రక్రియ జరాగాలని తెలిపాయారు. ప్రభుత్వం వారు కల్పించిన సదావకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియొగం చేసుకోవాలని కమీషనర్ బి.జబ్బార్ మియా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, సి.ఓ చంద్ర శేఖర్, ఆర్.పి లు , మునిసిపల్ సిబ్బంది , మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



హాజరైన డ్వాక్రా సంఘాల ప్రతినిధులు మెప్మా ప్రతినిధులు

# గజవాహాంపై ఏడుకొండలవాడు

**అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 29:**
బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆర్ఎఫ్ రోడ్డులోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సన్నిధానంలో ఉదయం విశేష పూజలను నిర్వహించారు. సాయంత్రం స్వామివారు సర్వాంగ సుందరంగా అలంకరించుకొని గజవాహనము పై ఆశీనులై భక్తజన కోటి కి దర్శన భాగ్యం కలుగజేశారు.



# యర్రగుడిలో స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరం

## వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ కుమార్ రెడ్డి..

**బెళుగుప్ప, సెప్టెంబర్ 29 :**
బెళుగుప్ప మండలం పరిధిలోని యర్రగుడి గ్రామంలో సోమవారం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆవులెన్న గ్రామ సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, మండల వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ కుమార్ రెడ్డి, డాక్టర్ రిషికేష్ ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కోసం, ఆరోగ్యం మెరుగుపరిచి, వైద్య సేవలు అందించడం కోసమే ప్రభుత్వము ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఈ వైద్య శిబిరంలో ముఖ్యంగా క్యాన్సర్ ను నివారించడానికి, మహిళా ఆరోగ్యం, పోషణ, పరిశుభ్రత, మహిళలకు రక్తహీనత పరీక్షలు గర్భిణీ స్త్రీలకు ప్రసూతి పరీక్షలు పిల్లలకు టీకాలు వేస్తారన్నారు. మహిళలు కౌమార దశలో ఉన్న బాలికలకు పరిశుభ్రత పోషక



ఆరోగ్య శిబిరంలో మాట్లాడుతున్న మండల వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ కుమార్ రెడ్డి



యర్రగుడిలో జరిగిన స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్‌లో పాల్గొన్న ఆవులెన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, డాక్టర్ రిషికేష్

ఆహారంపై అవగాహన కల్పిస్తారన్నారు. టెలి మేడిసన్ పై సౌకర్యాలు, రక్తపోటు, రక్తంలో చక్కెర, ముఖ్యంగా తల్లి శిశు రక్షణ, ఎం సి పి కార్డ్ మాతృత్వ యోజన నమోదు ఆయుష్మాన్ వందనం తదితర విషయాలను తెలియచేశారు. అనంతరం వైద్య శిబిరానికి వచ్చిన మహిళలకు, ఇతరులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆవులెన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, మండల వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ కుమార్ రెడ్డి, డాక్టర్ రిషికేష్, హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ, సిహెచ్ఓ పద్మావతి, పీహెచ్ ఎన్ సరోజ,టీడీపీ నాయకులు యర్రగుడి చిరంజీవి, ప్రభాకర్,వైద్య సిబ్బంది ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు..

# మెగా డి.యస్.సి. అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ అభినందనలు

**అనంతపురం కల్చరల్ , సెప్టెంబర్ 29:**
కూటమి ప్రభుత్వం 2025 సంవత్సరంలో నిర్వహించిన మెగా డీఎస్సీ నందు ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అభినందనలు తెలిపారు. స్థానిక కలెక్టరేట్ వద్ద ఉన్న ఆంధ్రప్రదేశ్ బీసీ స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ పొంది డీఎస్సీలో అర్హత సాధించి ఉద్యోగం నియామక పత్రాన్ని తీసుకున్న అభ్యర్థులకు సోమవారం రెవెన్యూ భవన్‌లోని గ్రీవెన్స్ హాల్లో అభినందనలు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ బి.సి.స్టడీ సర్కిల్ సంచాలకులు కుష్బూ కొఠారి అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేసి, శాలువ డైరీతో సత్కరించారు. ఆన్‌లైన్ ,



నియామక పత్రాలు అందజేస్తున్న కలెక్టర్



కలెక్టర్, డి.డి నుంచి నియామక పత్రాన్ని అందుకుంటున్న అభ్యర్థులు

ఆఫ్ లైన్ శిక్షణ తీసుకున్న వారిలో 14 మంది ఉద్యోగాలను సాధించారు., జ్వాలాపురం అలేఖ్య (స్కూల్ అసిస్టెంట్ మ్యాథమెటిక్స్), పి. జ్యోతి (స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్), వడ్డే ధనుంజయ (స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్), సాకే వరప్రసాద్ (టిజిటి)తో పాటు మిగతా 10 మంది ఉద్యోగాలకు అర్హత సాధించారని ఆంధ్ర ప్రదేశ్ బి.సి.స్టడీ సర్కిల్ సంచాలకులు కుష్బూ కొఠారి తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సి స్టడీ సర్కిల్ సిబ్బంది కోర్స్ కో ఆర్డినేటర్ పి.రవీంద్ర, అకౌంటెంట్ బి. వెంకటసుబ్బయ్య, జూనియర్ అసిస్టెంట్ జయ ప్రకాష్ లైబ్రేరియన్ బి. శ్రీనివాసులు, అటెండర్స్ గోపాల్, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి చర్చా గోష్టి పోటీలకు బెళుగుప్ప హైస్కూల్ విద్యార్థులు

## జిల్లాస్థాయి చర్చా గోష్టి పోటీలో బెళుగుప్ప విద్యార్థుల ప్రతిభ..

**బెళుగుప్ప, సెప్టెంబర్ 29 :**
పాఠశాల విద్యాశాఖ, వారధి ఇండియా ఫౌండేషన్ అఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహించిన జిల్లా స్థాయి చర్చాగోష్టి (డిబేట్) ( సోషల్ మీడియా వలన లాభాలు, నష్టాలు) పోటీలలో బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మేఘనాభాయి, ఐశ్వర్య మంచి ప్రతిభతో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్ పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ తెలిపిన వివరాల మేరకు,పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సోషల్ మీడియా వలన లాభాలు, నష్టాలపై అవగాహన కల్పించడానికి పాఠశాల విద్యాశాఖ , వారధి ఇండియా ఫౌండేషన్ వారు సంయుక్తంగా నిర్వహించిన జిల్లా స్థాయి చర్చాగోష్టి( డిబేట్ )లో సోషల్ మీడియా వలన లాభాలు మరియు నష్టాలు మీద బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మేఘనబాయి,ఐశ్వర్య విద్యార్థినులు జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి చర్చా గోష్టి పోటీలకు అర్హత సాధించారన్నారు. వీరికి మార్గ నిర్దేశిక ఉపాధ్యాయులుగా కె. గోవిందరెడ్డి వ్యవహరించారని, ఈ విద్యార్థులు ఇద్దరు వచ్చే నెల 10వ తేదీన జరిగే రాష్ట్రస్థాయి ఆన్లైన్ డిబేట్ పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. విద్యార్థినులు మాట్లాడుతూ డివైఈవో మల్లారెడ్డి, ఎంఈఓ–2 హరికృష్ణ, హెచ్ఎం వెంకటప్రసాద్ ప్రోత్సాహంతో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి



రాష్ట్రస్థాయి చర్చా గోష్టి (డిబేట్) పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం వెంకటప్రసాద్, గైడ్ టీచర్ గోవిందరెడ్డి

ఎంపిక కావడం జరిగిందని వారికి కృతజ్ఞతలన్నారు. ఈ విద్యార్థిని విద్యార్థులు ఇటువంటి పోటీలలో పాల్గొనడం వలన పోటీ పరీక్షల పట్ల ఉన్న భయం పోతుందని ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఆ దిశగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించాలని సూచిస్తూ, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం జిల్లా స్థాయి పోటీలలో విజేతలుగా నిలిచిన మేఘనభాయి,ఐశ్వర్య లను వారి మార్గదర్శక ఉపాధ్యాయులైన గోవిందరెడ్డి ను అభినందించడంతో పాటు రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో కూడా ప్రథమ స్థాయిలో నిలవాలని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.


నామకరణం మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, తదితరులు

# శుభ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ

**గుడిబండ, సెప్టెంబర్ 29:**
మండల పరిధిలోని కెకె పాళ్యం గ్రామంలో సోమవారం ఓ శుభ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ మేరకు స్థానిక తెదేపా నాయకుడు ప్రకాష్ కుమారుడు నామకరణం మహోత్సవంలో అయన పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, తెదేపా మండల కన్వీనర్ మద్దన్నకుంటప్ప, మైనార్టీ నాయకుడు సీనియర్ జర్నలిస్ట్ ఎ షబ్బీర్, సింగల్ విండో డైరెక్టర్ ప్రకాష్, నాయకులు వెంకటేష్, చిక్కన్న, బసవరాజు, నరసింహ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డులు పంపిణీ

**జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప ..**

**కౌతాళం, సెప్టెంబర్ 29:**
కౌతాళం మండలం కేంద్రంలో కర్నూలు జిల్లా అధ్యక్షులు తిక్కా రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం రోజున నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఐదు సంవత్సరాలుగా ఒక్క కార్డు కూడా రాలేదు ప్రజలు దీని గమనించగలరని కౌతాళం టౌన్ టిడిపి అధ్యక్షుడు కాశీ విశ్వనాథ్ అన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను మరియు అభివృద్ధి పనులను చేయడంలో ముందుంటుందని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది కౌతాళం టౌన్ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్ డీలర్లు అయ్యప్ప, యోహాన, జిన్నావలి, కృపావతి వెల్ఫేర్ అసిస్టెంట్ రాజు, సిద్దు మంజునాథ్ రఘురాం రాజబాబు పూగి నాగప్ప తదితరులు పాల్గొన్నారు.


నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప

# ఎసిబికి చిక్కిన అసిస్టెంట్ ఇంజనీర్

**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 29:**
ఆళ్లగడ్డ రహదారులు భవనాలు శాఖ డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న దూదేకుల దస్తగిరి సోమవారం జిల్లా అవినీతి నిరోధక శాఖ అధికారులు లంచం తీసుకుంటుండగా వల పని పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎసీబి డీఎస్పీ సోమన్న మీడియాతో మాట్లాడుతూ, ఆప్టిక్ ఫైబర్ కేబుల్ పని కోసం కాంట్రాక్టర్ నుండి దస్తగిరి రూ.55,000 లంచం డిమాండ్ చేశారు అని తెలిపారు. బాధితుడు రమేష్ మొదట రూ. 40,000 నగదు ఇచ్చాడన్నారు. మిగిలిన 15,000 కోసం మళ్లీ డిమాండ్ చేయగా, తమకు ఫిర్యాదు చేశారన్నారు. ఈ ఫిర్యాదు మేరకు అధికారులు దస్తగిరిని రెడ్ హ్యాండెడ్‌గా గుర్తించి, లంచం తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నప్పుడు దాడి చేసి కేసు నమోదు చేశారు అని డీఎస్పీ సోమన్న తెలిపారు.


గంగమ్మ మాతను ముత్యాలతో అలంకరించిన దృశ్యం

# సరస్వతి మాతగా గంగాభవాని

**ఆదోని, సెప్టెంబర్ 29:**
ఆదోనిలో వెలసిన శ్రీ గంగాభవాని మాతను సోమవారం రోజు సరస్వతి మాతగా అలంకరించారు. అమ్మవారు సరస్వతి మాతగా భక్తులకు దర్శనమిచ్చింది. ఆలయ అర్చకులు సత్యనారాయణ స్వామి, మధుసూదన్ రావు లు ఆధ్వర్యంలో అమ్మవారిని అలంకరించారు. ఉదయము ఏడు గంటల నుంచి అమ్మవారికి ఆకు పూజ, అభిషేకాలు, అర్చనలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరము భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం అమ్మవారిని సరస్వతి మాతగా అలంకరించడం జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు.


గంగాభవాని దేవాలయంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

# తల్లులు, గురువులు, మార్గదర్శకులుగా వ్యవహారించాలి

**కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ..**

**నెల్లూరు,సెప్టెంబర్ 29:**
అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు తల్లులుగా, గురువులుగా, మార్గదర్శకులుగావ్యవహ రించాలని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి సూచించారు. కావలి నియోజకవర్గంలో అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ ఉద్యోగాలకు నియమితులైన 30 మందికి సోమవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణా రెడ్డి, సిడిపిఓ సౌజన్య నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఎంపికలో ఎలాంటి తప్పులు జరగకుండా తగిన పరిశీలనలు చేసి, అర్హత ఉన్నవారికే ఉద్యోగాలు ఇచ్చామని ఎమ్మెల్యే చెప్పారు. మీ ప్రవర్తన, మీ నైజం, మీ బాధ్యతా భావం చూసి ఈ నియామకాలు జరిగాయని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల కోసం ఆలోచించి అంగన్వాడీ కేంద్రాల ద్వారా గ్రామాల్లో తల్లి-బిడ్డల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ఈ నియామకాలతో కొత్తగా ఎంపికైన మహిళలు గ్రామాల్లో పవిత్రమైన సేవా వృత్తిలోకి అడుగుపెడుతున్నారని పేర్కొన్నారు. ఉద్యోగం అంటే కేవలం జీతం కాదని, బాధ్యతని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం చేరేలా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి బిడ్డ ఆరోగ్యవంతంగా పెరగడం కోసం కృషి చేయాలని చెప్పారు.72 నెలల వయస్సు వరకూ పిల్లలు అంగన్వాడీ కేంద్రాల ఆధీనంలో ఉంటారని, మీరు


హెల్పర్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేస్తున్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

వారికి మొదటి గురువులు, మొదటి మార్గదర్శకులని ఎమ్మెల్యే గుర్తుచేశారు. పిల్లల్లో లోపాలను గుర్తించి తల్లిదండ్రులకు తెలియజేయడం, విద్యాబుద్ధులు నేర్పించడం మీ బాధ్యత అని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, అంగన్వాడీ సూపర్ వైజర్లు, సిబ్బంది, టీడీపీ నాయకులు, పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదం బాధితులకు ఎమ్మెల్సీ అండ

**నెల్లూరు, సెప్టెంబర్ 29:**
నెల్లూరు సంతపేట ోని పాత వస్త్ర మార్కెట్‌లో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో అగ్నికి ఆహుతైన షాపులను వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సందర్శించిబాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితులతో మాట్లాడి జరిగిన నష్టం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితులు 30 కుటుంబాలకు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సంతపేట పాత వస్త్ర దుకాణంలో జరిగిన అగ్ని ప్రమాదం పేదలు ఎంతో నష్టపోయారు.ఏ పూటకు ఆ పూట వ్యాపారం చేసుకుంటే తప్ప వారికి పూట గడవని పరిస్థితి అన్నారు.
అగ్ని ప్రమాదంలో 30 షాపులు అగ్నికి ఆహుతవగా 8 షాపులు వారు పూర్తిగా సర్వం కోల్పోయి రోడ్డున పడ్డారని, 22 దుకాణాలు పాక్షికంగా దెబ్బతిని.. వారు వ్యాపారాలు చేసుకోలేని స్థితిలో ఉన్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో బాధితులు 2 నెలలు పాటు వ్యాపారం చేసుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు.ఒక్కొక్క దుకాణంలో బట్టలు కాలిపోయి తడిచిపోయి 2 లక్షలు మేర ఆస్తి నష్టం జరిగిందన్నారు.నష్టపోయిన బాధితులకు భరోసా కల్పించే దిశగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫునుంచి నష్టపోయిన 30 కుటుంబాలకు బియ్యం నిత్యవసర వస్తువులు అందజేశామని తెలిపారు.
ఘటన జరిగి నాలుగు రోజులు అవుతున్న ప్రభుత్వం ఇంతవరకు బాధితులను ఆదుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు.గత వైసిపి ప్రభుత్వం ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు.. ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితులకు అండగా నిలిచిందన్నారు. బాధితులకు అగ్ని


అగ్ని ప్రమాద బాధితులకు సాయం అందిస్తున్న ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

ప్రమాదం జరిగి నాలుగు రోజులు కావస్తున్న అధికార పార్టీ నేతలు ఇంతవరకు కంటి తుడుపు మాటలు చెబుతూ కాలం వెల్లదీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బాధితులను ఆదుకోవాలన్న చిత్తశుద్ధి అధికార పార్టీ నేతల్లో కరువైందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బాధితులు ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో వైఎస్ఆర్సిపి కూడా బాధితుల పక్షాన అండగా నిలిచి జిల్లా కలెక్టర్ కి జరిగిన నష్టం గురించి వివరించి బాధితులకు మరింత మెరుగ్గా ఆర్థిక సహాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలకు అండగా నిలుస్తాం ..

**మాజీ మంత్రి కాకాణి ..**

**నెల్లూరు, సెప్టెంబర్ 29:**
అధికారంలో ఉన్న లేకున్నా ప్రజలకు అండగా ఉంటామని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం అయినా మనుబోలు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి యొక్క స్థానాల్లో గెలిపించి ముఖ్యమంత్రి ఎన్ని చేసుకుంటామని భరోసా వ్యక్తం చేశారు.చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. చంద్రబాబు నిరుద్యోగులను మహిళలను మోసం చేశాడని దుయ్యబట్టారు.మనుబోలులో విశ్రాంత ఉపాధ్యాయులు పల్లం రెడ్డి బాలకృష్ణారెడ్డిని,పిడూరు పాలెం లో గోపీనాథ్ రెడ్డి ని బద్దెవోలు లో ఇటీవల వాగులో పడి చనిపోయిన చల్లా చిన్న రమణయ్య కుటుంబాన్ని పరామర్శించారు.నిరుద్యోగ భృతి ఇవ్వలేదని విమర్శించారు. అధికారం రాగానే కరెంట్ చార్జీలు పెంచిన ఘనత చంద్రబాబు దే అన్నారు. కరెంట్ చార్జీల పేరుతో అధికంగా 983 కోట్లు జనం నుంచి లాక్కున్నారన్నారు.ఈ ఆర్ సి హెచ్చరికలతో తిరిగి ఇస్తానని చెప్తున్నారన్నారు.సోమిరెడ్డి గ్రావెల్ మట్టి అనుకుంటున్నాడని ఆయన విమర్శించారు. రైతులు తీవ్రంగా నష్టపోయారని గిట్టుబాటు ధర కూడా లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోచిట్టమురు అజయ్ కుమార్ రెడ్డి, బొమ్మిరెడ్డి హరి గోపాల్ రెడ్డి,దాసరి భాస్కర్ గౌడ్, కడివేటి చంద్రశేఖర్ రెడ్డి,ముంగర రవీంద్రరెడ్డి,కుడుముల వెంకటరమణ గౌడ్,హర్షవర్ధన్ రెడ్డి, బద్వేల్ సర్పంచ్ ఉగ్గుముడి శశి కుమార్ రెడ్డి,కిషోర్ నాయుడు, కోటేశ్వర్ గౌడ్,గుంజి రమేష్,గిరి, మల్లి బాలకృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి మనోహర్ రెడ్డి,దయాకర్, తదితరులు పాల్గొన్నారు.


మనుబోలు మండలంలో పర్యటించిన అనంతరం మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి

# ఎలక్షన్ కమిషన్ పారదర్శకంగా పనిచేయాలి

**దొంగ ఓట్లు ఏరిపారేయండి ..**
**ఓటు చోరీపై సంతకాల సేకరణ..**
**సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు**
**నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ..**

**నెల్లూరు సెప్టెంబర్ 29**
నెల్లూరు జనార్దన్ రెడ్డి కాలనీ లో ఓట్ చోరీపై సంతకాలు సేకరణ కార్యక్రమం సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. నారపరెడ్డి మాట్లాడుతూ ఓట్ల అవకతవకలపై గత నాలుగు నెలలుగా రాహుల్ గాంధీ మాట్లాడుతున్న బిజెపి ప్రభుత్వం ఈ విషయంపై స్పందించడం లేదని, రాజ్యాంగబద్ధ సంస్థ అయిన ఎలక్షన్ కమిషన్ను మోడీ తన గుప్పెట్లో పెట్టుకొని ఆడిస్తున్నారని దుయ్య బట్టారు. 54వ వార్డ్ ఇన్చార్జి డాక్టర్ నరసాపురం ప్రసాద్ సమక్షంలో జనార్దన్ రెడ్డి కాలనీ లో ఉన్న ఇంటింటికి వెళ్లి దొంగ ఓట్లపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంచుతూ, సంతకాల సేకరణ చేపట్టారు.ప్రతి కుటుంబంలో ఒక్కొక్కరికి రెండు, మూడేసి ఓట్లు వివిధ ప్రాంతాలలో ఉన్నాయని, కొంతమంది ఓట్లు పక్షపాతంగా ఎత్తివేసారని, ప్రజలందరూ ఓటింగ్ వ్యవస్థ పై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ఎలక్షన్ కమిషన్ ప్రజాస్వామ్యబద్ధంగా తన విలువలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కే సంజయ్ కుమార్, సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సుధీర్, కాంగ్రెస్ యువ నాయకుడు అష్రఫ్, మీరా మొహిద్దిన్,గౌస్ మొహిద్దిన్, రసూల్, నరసింహ, నజీర్ తదితరులు పాల్గొన్నారు.


ఓటు చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డి

# నియోజకవర్గం అభివృద్ధికి సహకారం అందించండి

**జిల్లా నూతన కలెక్టర్, ఎస్పీలకు**
**ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి..**

**పుట్టపర్తి, సెప్టెంబర్ 29:**
రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని శ్రీ సత్యసాయి జిల్లా నూతన కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఐఏఎస్ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్ లకు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. సోమవారం పుట్టపర్తికి వచ్చిన ఎమ్మెల్యే సునీత కలెక్టర్ ను గౌరవపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలిపారు. రాప్తాడు నియోజకవర్గ పరిస్థితుల గురించి కలెక్టర్ కు వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి మీ సహకారం అవసరమని వివరించారు. మరోవైపు జిల్లా పోలీస్ కార్యాలయానికి వెళ్లి ఎస్పీ సతీష్ కుమార్ ను కలిశారు. రాప్తాడు నియోజకవర్గంలో శాంతి భద్రతల గురించి చర్చించారు.


సిపిఐ నేతలతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

# సిపిఐ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

**నెల్లూరు,సెప్టెంబర్ 29 :**
వైఎస్ఆర్ సీపీకి చెందిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి సోమవారం సాయంత్రం జిల్లా సిపిఐ కార్యాలయం రామకోటయ్య భవన్ కు విచ్చేశారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగేలా సాయి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు కలసి పోరాటం చేస్తామని భవిష్యత్తులో ప్రజా సమస్యలపై కలసి పనిచేసేందుకు తాము ఇప్పుడు సిద్ధంగా సిద్ధమని చంద్రశేఖర్ రెడ్డి తెలుపగా అరిగేల సాయి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉంటుందని రాజకీయంగా ఎపి పార్టీ ప్రజా వ్యతిరేకల విధానాలు అవలంబించిన తప్పక దానిపై పోరాటం చేసేందుకు కమ్యూనిస్టు పార్టీ సిద్ధంగా ఉంటుందని పేదల బడుగు బలహీన వర్గాల పక్షాన పోరాటం చేసేయడమే కమ్యూనిస్టు పార్టీ యొక్కలక్ష్యమని తెలిపారు .
ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు వి.రామరాజు,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జిలాని ఖాన్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి లీల మోహన్ నెల్లూరు రూరల్ సిపిఐ సహాయ కార్యదర్శి ఆదినారాయణ లతోపాటు పలువురు సిపిఐ వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. నెల్లూరు నగరంలోని సంతపేట మార్కెట్ లో సంభవించిన అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించేందుకు విచ్చేసిన చంద్రశేఖర్ రెడ్డిని లీలామోహన్ జిల్లా పార్టీ కార్యాలయానికి ఆహ్వానించగా ఆయన జిల్లా పార్టీ కార్యాలయానికి విచ్చేశారు.


గ్రీవెన్స్ లో డిఎస్పికి వినతి పత్రం అందజేసిన సామాజికవేత్త ఇర్ల వెంకట రమణయ్య

# సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి

**రూరల్ డిఎస్పికి వినతి..**

**నెల్లూరు, సెప్టెంబరు 29:**
సైబర్ నేరాలు, హెల్మెట్ దారణ, డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రూరల్ డిఎస్ పి ఘట్టమనేని శ్రీనివాస్ రావుకు న్యాయవాది, సామాజికవేత్త ఇర్ల వెంకటరమణయ్య వినతి పత్రం అందజేశారు. స్థానిక జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో డిఎస్ పికు, న్యాయవాది, సామాజికవేత్త ఇర్ల వెంకటరమణయ్య వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణయ్య మాట్లాడుతూ ప్రమాదాలకు గురికాకుండా వాహనదారులుకు రహదారి భద్రతలపై అవగాహన తప్పనిసరి అని అభిప్రాయం వ్యక్తం చేశారు.
జిల్లాలోని పలువురు యువత డ్రగ్స్ బారిన పడి బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా శాంతి భద్రతలను మరింతగా పటిష్టం చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

# అగ్ని ప్రమాదం బాధితులకు నష్టపరిహారాన్ని అందించాలి

**సిపిఎం నేతలు..**

**నెల్లూరు, సెప్టెంబర్ 29 :**
నెల్లూరు సిటీ నియోజకవర్గం సంతపేట పాత గుడ్డల మార్కెట్లో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన చిరు వ్యాపారులకు ప్రభుత్వం నుండి ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు చొప్పున నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) నగర కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు బాధితులు మాట్లాడారు. అనేక సంవత్సరాల నుండి సంతపేట పాతగుడ్డల మార్కెట్లో ఉన్న చిరు వ్యాపారులు నిరుపేదలకు బట్టలు అమ్ముకుంటూ అప్పులతో జీవితాలు గడుపుకుంటున్నారని అన్నారు.
గురువారం రాత్రి విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ వల్ల ఏర్పడిన ప్రమాదంతో మార్కెట్లోని అన్ని షాపులు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, షాపులలోని బట్టలు అగ్నికి ఆహుతి అయ్యాయని తెలిపారు.దీనివల్ల వ్యాపారులు ఒట్టి చేతులతో నిలబడ్డారని అన్నారు. వీరందరూ నిరుపేదలుగా ఉన్న వ్యాపారులు కావడంతో ప్రభుత్వం నుండి ఒక్కొక్క షాపుకు రెండు లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కలెక్టర్ ను కోరారు. స్పందించిన కలెక్టర్ తమ వంతు సహాయం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో, సిపిఎం నెల్లూరు నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్, బీపీ నరసింహ, నాయకులు జి సురేష్,సిపిఐ నాయకులు సిరాజ్, షాన్ వాజ్, అజీజ్ వ్యాపారులు పాల్గొన్నారు.


జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన అనంతరం మాట్లాడుతున్న సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు


వంకమద్దిలో రైతు ఉత్తయ్య పొలంలో వేరుశనగ పంట దిగుబడి లెక్కిస్తున్న మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి

## వేరుశెనగపంట కోత ప్రయోగం

**నంబులపూలకుంట: సెప్టెంబర్ 29:**
మండలంలోని వంకమద్ది గ్రామంలో రైతు ఉత్తయ్య వేరుశనగ పొలంలో సోమవారం వాతావరణ బీమా కింద మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి,గణాంక అధికారి గంగాద్రి ఆధ్వర్యంలో పంట కోత ప్రయోగం నిర్వహించారు . ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ 5 ఇంటు 5 ప్లాట్ సైజులో సరాసరి దిగుబడిని లెక్కించగా దిగుబడి 5 కేజీల 500 గ్రాములు దిగుబడి నమోదు కావడం జరిగింది. అలాగే మండలంలోని వెలిచెలమల, గౌకనపల్లి, మరికొమ్మ దీన్నే, ఎదురుదొన, పెడబల్లి గ్రామాలలో ఈ ఖరీఫ్ 2025 కు సంబంధించి వేరుశనగ పంట కోత ప్రయోగాలు పూర్తి చేశామని అలాగే దిగుబడి అంచనా ఎకరానికి 15 బస్తాలు వచ్చే అవకాశం ఉందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు గ్రామ ఎం. పి. ఈ. ఓ. సునీత , గ్రామ రైతు వంకమద్ధి నరసింహులు, రైతులు పాల్గొన్నారు.



## సరస్వతిగా కటాక్షించిన అమ్మవారు

**అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 29:**
శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అనంతపురంలోని రామచంద్ర నగర్ షిరిడి సాయిబాబా దేవాలయం నందు 8వ రోజు చదువుల తల్లి సరస్వతీ దేవిగా భక్తులను కటాక్షించారు

## ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు

*శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి శ్రీ సరస్వతి మాత అలంకరణ..*
*శ్రీ కన్యకా పరమేశ్వరి దేవికి వజ్ర కవచ అలంకరణ ..*

**అమరాపురం, సెప్టెంబర్ 29:**
అమరాపురం పురాతనొ దేవాలయాలు శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి శ్రీ సరస్వతి మాత అలంకరణ అర్చకులు శ్రీనిధి భట్టర్, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి వజ్ర కవచ అలంకరణ అర్చకులు హరీష్ భట్టర్ ఆధ్వర్యంలో అభిషేకం వివిధ రకాల పూజలు చేసి మహా మంగళ హారతి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు ఈ కార్యక్రమాలు ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు వచ్చి దర్శనం చేసుకున్నారు.


శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి సరస్వతి మాత అలంకరణ
శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి వజ్ర కవచ అలంకరణ

## మధ్యాహ్నం 3 గంటలకే మూతపడిన

# గుండ్లపల్లి గ్రామ సచివాలయం

**సమయపాలన పాటించని సచివాలయ సిబ్బంది..**
**లి సేవల కోసం వచ్చి వెనుతిరిగిన గ్రామస్తులు..**
**కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా పనితీరు..**

**బెళుగుప్ప, సెప్టెంబర్ 29:**
ప్రజలకు గ్రామాలలోనే మెరుగైన సేవలు అందించాలన్న ఉన్నత లక్ష్యంతో గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి, లక్షలాదిమంది సచివాలయ ఉద్యోగులను నియమించి ప్రజలకు సేవలు అందించాలని సూచిస్తే అందుకు భిన్నంగా సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించకుండా, విధులలో నిర్లక్ష్యమహిస్తూ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. బెళుగుప్ప మండలంలో వివిధ గ్రామాలలో ఏర్పాటుచేసిన సచివాలయాలలో పలువురు సిబ్బంది సమయపాలన పాటించకుండా, ఎప్పుడో ఒకప్పుడు వస్తూ, మధ్యాహ్నానికే ఇంటి ముఖం పడుతున్నారు. వివిధ పనుల నిమిత్తం ప్రజలు సచివాలయానికి వస్తే సచివాలయ సిబ్బంది కోసం వేచి చూడాల్సి వస్తుందని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. కొన్ని గ్రామ సచివాలయాలలో సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించకుండా వ్యవహరిస్తున్నారు.



మధ్యాహ్నం 3 గంటలకే గుండ్లపల్లి గ్రామ సచివాలయానికి తాళాలు వేసిన దృశ్యం

వారం చివరి దినాలలో (వీకెండ్ ) అయితే కొంతమంది సచివాలయం ఉద్యోగులు విధులకు డుమ్మా కొడుతున్నారు. సచివాలయ సిబ్బంది విధులలో నిర్లక్ష్యానికి నిదర్శనమే...బెళుగుప్ప మండలం పరిధిలోని గుండ్లపల్లి గ్రామ సచివాలయం సిబ్బంది మధ్యాహ్నం 3 గంటలకే గ్రామ సచివాలయానికి తాళాలు వేసి వెళ్లిపోయారు దీంతో వివిధ పనుల నిమిత్తం వచ్చిన గ్రామస్తులు సచివాలయం కు తాళాలు వేసి ఉండడంతో వెనుతిరిగి వెళ్ళిపోయారు. విలేకరుల బృందం పరిశీలనలో తేటతెల్లమయింది. ఈ గ్రామ సచివాలయంలో పదిమంది సచివాలయం ఉద్యోగులు పనిచేస్తున్నారు. అయితే కనీసం ఒక్క అధికారి కూడా లేకపోవడం వారికి విధుల పట్ల ఎంత బాధ్యత ఉందో తెలుస్తోందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. సచివాలయం ఉద్యోగులు ఇంత అధ్వానంగా తమ విధులను నిర్వర్తిస్తుంటే సంబంధిత ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు. కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా సచివాలయ సిబ్బంది వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. మండల సర్వసభ్య సమావేశాల్లో సచివాలయం సిబ్బంది విధులలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించినా వారి పనితీరులో ఎటువంటి మార్పు రాలేదు. ముఖ్యంగా విధులలో నిర్లక్ష్యం వహిస్తూ, సమయపాలన పాటించని సచివాలయ సిబ్బందిపై ఎంపీడీవో అధికారులు శాఖపరమైన చర్యలు తీసుకుని, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లాలంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత మండల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు సచివాలయ సిబ్బంది విధులపై దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు..

### ఎంపీడీవో లక్ష్మీనారాయణ వివరణ..

గుండ్లపల్లి గ్రామ సచివాలయం అధికారులు 3 గంటలకే తాళాలు వేసి వెళ్లిపోయిన విషయాన్ని ఎంపీడీవో లక్ష్మీనారాయణ దృష్టికి విలేకరులు తీసుకుని వెళ్ళగా పంచాయతీ కార్యదర్శి పింఛన్ డబ్బులు తీసుకోవడానికి వెళ్లారని, మిగిలిన వారైనా ఉండాలని, దీనిపైన విచారించి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో లక్ష్మీనారాయణ వివరణ ఇచ్చారు.

## భక్తరపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి జిల్లెడుగుంట శ్రీ ఆంజనేయ స్వామి

# దేవాలయ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం

**మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి..**

**రొళ్ల, సెప్టెంబర్ 29 :**
మడకశిర మండలం భక్తరపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి జిల్లెడుగుంట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్‌గా సోమవారం నరసేగౌడ్ ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. మడకశిర మండలం భక్తరపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి, జిల్లేడు కుంట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్‌గా నరసేగౌడ్ ఎన్నిక కాగా దేవాలయ కమిటీ మెంబెర్ ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి,రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్షినారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ కురుమూర్తి కన్వీనర్లు నాగరాజు, నాగరాజు, సర్పంచ్ రామాంజినేయులు, ఎండోమెంట్ ఈఓ నరసింహ రాజు, ఇన్స్పెక్టర్ ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జిలు ప్రధాన కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి


టిడిపి నాయకులు , కమిటీ సభ్యులను సన్మానించిన దృశ్యం


శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్ , సునీత


సీఐ రామారావును సత్కరిస్తున్న బిజెపి నాయకులు

## గుత్తి సీఐని కలిసిన టిడిపి, బిజెపి నాయకులు

**గుత్తి, సెప్టెంబర్ 29:**
గుత్తి పట్టణ సిఐ గా బాధ్యతలు స్వీకరించిన రామారావును సోమవారం గుత్తి మండలానికి చెందిన పలువు రు తెలుగుదేశం పార్టీ నాయకులు భారతీయ జనతా పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు సిఐడి దృశ్యాలువాలు కప్పి పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గుత్తి పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్యుమెంట్ రైటర్ రామకృష్ణ బీజేపీ నాయకులు రామాంజనేయులు ఓబులయ్య నారాయణ రెడ్డి వెంకప్ప తోపాటు పలువురు బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు


సీఐ రామారావును సత్కరిస్తున్న పట్టణ టిడిపి నాయకులు

# ఇంటి పట్టాల కోసం దరఖాస్తు చేసుకోండి

**జెడ్పిటిసి ఉమేష్, మండల పార్టీ కన్వీనర్ తిప్పేస్వామి..**

**అగళి, సెప్టెంబర్ 29:**



ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకొన్న ప్రతి ఒక్కరూ ఇంటి పట్టాల కోసం దరఖాస్తు చేసుకోవాలని జడ్పీటీసీ ఉమేష్, మండల పార్టీ కన్వీనర్ తిప్పేస్వామి, సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శిల్పాకెంచు యాదవ్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి ఇళ్ల సౌకర్యం కల్పించడానికి కూటమి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. మండలవ్యాప్తంగా ఇప్పటివరకు 2802 ఇళ్ల కోసం హౌసింగ్ కార్యాలయం లో దరఖాస్తు చేసుకొన్నారని వారందరూ మండల రెవిన్యూ కార్యాలయం లో ఇంటి పట్టా కోసం సాధ్యమైనంత త్వరగా దరఖాస్తు చేసుకొని ఇంటి పట్టాను హౌసింగ్ కార్యాలయంలో అధికారులకు ఇవ్వాలని



తెలిపారు.త్వరలోనే ఇళ్లు మంజూరు అవుతాయని తెలిపారు.గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు ఒక్క ఇళ్లు కూడా నిర్మించలేక పోయారని కూటమి ప్రభుత్వం మండలానికి ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఏఒక్కరూ ఇళ్లు లేదని చెప్పడానికి అస్కారం లేకుండా ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. దీంతో నియోజకవర్గానికి వేలాది సంఖ్యలో ఇళ్లు మంజూరు అవుతాయన్నారు.కావున ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకొన్నా ప్రతి ఒక్కరూ ఇంటి పట్టా కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు.


లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

# శ్రీ కేంచమాంబా దేవికి శ్రీ సరస్వతి దేవి అలంకరణ

**చిన్నారికి అక్షరాభ్యాసం..**

**అమరాపురం, సెప్టెంబర్ 29:**
మండల పరిధిలోని తమ్ముడేపల్లి పంచాయితీ గౌడనకుంట గ్రామంలో దసరా ఉత్సవాల్లో భాగంగా శ్రీ కెంచమాంబా దేవికి సోమవారం శ్రీ సరస్వతి దేవి అలంకరణ అర్చకులు చిదానంద స్వామి నిర్వహించారు. శ్రీ సరస్వతీ మాత ప్రత్యేక పూజలు అభిషేకం, కుంకుమార్చన వివిధ రకాల పూజలు నిర్వహించి భక్తులు తెచ్చిన పూలతో అలంకరణ చేశారు.. వచ్చిన భక్తాదులకు మహా మంగళహారతి తీర్థప్రసాదాలులకు అందజేశారు. సరస్వతీ మాతకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి హుడుగుర్ గ్రామానికి చెందిన మమత జగదీష్ వీరి కూతురు అనిక వర్ష కు అక్షరాభ్యాసం చేపట్టారు. శ్రీ కెంచమాంబ దేవి ఆలయ కమిటీ సభ్యులు మాదేరు వంశస్థులు శ్రీ సరస్వతీ మాతకు వడ బియ్యం సమర్పించుకున్నారు. పూజా కార్యక్రమాలు అభిషేకం పూలతో అలంకరణ వచ్చిన భక్తాదులకు తీర్థప్రసాదాలు, అన్న ప్రసాదం నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సరస్వతి మాత దర్శనం చేసుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు.


శ్రీ కేంచమాంబా దేవికి శ్రీ సరస్వతీ మాత అలంకరణ


జగదీష్, మమత దంపతుల కూతురు అనికవర్షకు అక్షరాభ్యాసం చేస్తున్న దృశ్యం


శ్రీ కేంచమాంబ దేవికి శ్రీ సరస్వతీ దేవి అలంకరణ పూజలు నిర్వహిస్తున్న భక్తులు
మాదేరు వంశస్థులు శ్రీ కేశమాంబ దేవికి వడిబియ్యం సమర్పించుకున్న దృశ్యం



మాట్లాడుతున్న అశోక్ బాబు.

# ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

**మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అశోక్ బాబు..**

**నందలూరు సెప్టెంబర్ 29 :**
ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి. అశోక్ బాబు అన్నారు. సోమవారం నందలూరుకు చేరుకున్న రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు దళిత నాయకులు స్వాగతం పలికారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ ఆధ్వర్యంలో అశోక్ బాబును ఘనంగా సత్కరించారు. అనంతరం అశోక్ బాబు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ద్వారా మాలలు అన్ని విధాలుగా నష్టపోతారన్నారు. కొందరి మాయమాటల మోజులో పడి కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ చేయడం అన్యాయం అన్నారు. దేశంలో రాజ్యాంగాన్ని పరిరక్షించేందు కోసమే ఈ యాత్ర చేపట్టామన్నారు. మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగం సంజీవ్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు అనూహ్య స్పందన వస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మోదపోతుల రాము, ఆర్ముగం విశ్వనాథ్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు పెనుబాల నాగ సుబ్బయ్య,కాకి చంద్ర, నాయన పల్లి ఆదినారాయణ, తుమ్మది శివకుమార్, గుడిష సుబ్రహ్మణ్యం, ఎముక దుర్గయ్య, శివ నరసింహులు, సురేష్, నాగభూషణం,నాగరాజు,డిస్కో మని తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన వాసవీ మాత

**నందలూరు : సెప్టెంబర్ 29:**
మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 7 వ రోజు సోమవారం శ్రీ సరస్వతి దేవి అలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం పురోహితులు బండాత్మకూర్ శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, చండీ పారాయణం,నిర్వహించారు.సాయంత్రం మహిళలు సహస్రనామ కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మొక్కలను తీర్చుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలను అందజేశారు.



సరస్వతీ దేవి అలంకారంలో వాసవి కన్యకా మాత

**ఘనంగా బింద సేవ..**
కన్యకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం బింద సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య యువకులు బిందెను తలపై ఎత్తుకొని శరభలు పాడుకుంటూ ఆర్యవైశ్యుల ఇంటింటికి వెళ్లి పూజలు అందుకొని తిరిగి కన్యకా పరమేశ్వరి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, ఉపాధ్యక్షులు యంబలూరు నరసింహస్వామి, మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహ శ్రేష్టి, సెక్రెటరీ గెలివి నాగ సురేంద్ర కుమార్, సంయుక్త కార్యదర్శులు యంబలూరు నరసింహ ప్రసాద్, మంచి కంటి నారాయణ, వల్లంకొండు చంద్రశేఖర్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు భూపాలం సునీల్, కుమార్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.



బిందెసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆర్యవైశ్య యువకులు



సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద భక్తుల సందడి

# సుబ్రమణ్యా స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తాదులు

**రామకుప్పం, సెప్టెంబర్ 29:**
వల్లి దేవసేన సుబ్రహ్మణ్యస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ వారం ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తాదులు పోటెత్తారు. సోమవారం ఉదయం స్వామి వాళ్లకు అభిషేకాలు నిర్వహించి వేద పండితులు మంత్రోచ్చారణతో పూజలు చేసి భక్తులకు దర్శన ఏర్పాటు చేశారు. భద్ర మద మాసంలో ప్రతి ఏటా ఐదు సోమవారం ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఆలయం దినదినాభివృద్ధి చెంది భక్తుల కోర్కెలను నెరవేరుస్తూ ప్రసిద్ధిగాంచింది. నాగుల పుట్టలో కళ్ళు ,పలిగలు, ముక్కు, చెవి, పంచలోహాలతో పాలు పోసి , ఆలయ ప్రాకారోత్సవం చేసి తీర్చుకున్నారు. ఆలయ పరిసరాల్లో ఉన్న శ్రీ పద్మావతి, వెంకటేశ్వర స్వామి, శనీశ్వర స్వామి ఓం శక్తి ఆలయం, ఆంజనేయస్వామి, వినాయక స్వామి ఆలయాల్లో కూడా భక్తులు పోటెత్తారు. ఆలయ నిర్వాహకులు, పోలీసులు భక్తులకు భచేసి ఏర్పాటు చేసి అన్నప్రసాదాలు పంచిపెట్టారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా స్థానిక పోలీసులు, ఆలయ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

# సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం

**ఎల్ఎన్ పేట, సెప్టెంబర్ 29 :**
శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సరస్వతి దేవి అవతారంలో సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు.లక్ష్మీ నర్సు పేట మండలంలోని బసవరాజు పేట చెవిటమ్మ తల్లి ఆలయ ఆవరణలో సరస్వతి దేవి అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు జగన్నాథ పత్రి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు.అలాగే బొర్రమాంబపురం గ్రామం లోని లక్ష్మీ గణపతి సమేత దుర్గాదేవి ఆలయ ఆవరణ లో సరస్వతీ దేవి అవతారంలో భక్తులు దర్శించుకున్నారు.ఆలయ పురోహితులు నాగవరపు.వెంకటేష్ ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు.పరిసర గ్రామాల భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయాలు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.



# పిజెఆర్ఎస్ ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

**తహసీల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి..**

**దువ్వూరు, సెప్టెంబర్ 29:**
పిజెఆర్ఎస్ ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని తహసీల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం ఏర్పాటు చేసే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీవో రామకృష్ణ లు మాట్లాడుతూ మండల స్థాయిలో వచ్చే అర్జీలతోపాటు, గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అన్ని శాఖల అధికారులు తప్పని సరిగా హాజరవుతూ వారి వారి శాఖలకు సంబంధించిన ఫిర్యా దులను స్వీకరించి తక్షణమే పరిష్కార మార్గం చూడాలనివారు సూచించారు.ఈ కార్యక్రమం లొ పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, ఉపాధి హామీ ఎపిఓ లక్ష్మీనారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ యేమిరెడ్డి సంజీవ్ రెడ్డి

# సరస్వతి దేవి అలంకారంలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు

**రామకుప్పం, సెప్టెంబర్ 29:**
నవరాత్రుల సందర్భంగా ఎనిమిదవ రోజైన మండల కేంద్రంలోని వెలిసి ఉన్న కన్యకా పరమేశ్వరి అమ్మవారు సరస్వతి దేవి అలంకారం, ఆనిగనూరులో తమలపాకుల అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. సోమవారం సాయంత్రం పంచామృతాభిషేకం, వివిధ పుష్పాలతో అలంకరణ, దీపారాధన భక్తిశ్రద్ధలతో అమ్మవారి పాటలు ఆలపించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.



విశేష అలంకరణలో కన్యకా పరమేశ్వరి అమ్మవార్లు

# 10 నుండి సౌత్ ఇండియా లెవెల్ క్యారమ్స్ పోటీలు

**నందలూరు, సెప్టెంబర్ 29 :**
నందలూరు రైల్వే కేంద్రంలోని రైల్వే ఇన్స్టిట్యూట్ నందు యంగ్ మెన్స్ క్యారమ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సౌత్ ఇండియా లెవెల్ క్యారమ్స్ పోటీలు అక్టోబర్ 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు కమిటీ వారు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు సోమవారం మాట్లాడుతూ పోటీలో పాల్గొనదలచినవారు అక్టోబర్ 5వ తేదీ లోపల ఎంట్రీలు పంపాలని తెలిపారు. క్యారమ్స్ పోటీలు(స్ట్రైట్ గేమ్) లో ఉంటాయని తెలియజేశారు.ఎంట్రీలను బి.ఎన్.శంకర్ ప్రెసిడెంట్, యంగ్ మెన్స్ క్యారమ్స్ అసోసియేషన్, నందలూరు అన్నమయ్య జిల్లా,వారికి పంపాలని తెలిపారు.ఎంట్రీల కోసం బియన్. శంకర్ (7732054403), జి. నాగభూషణం (9908095211), ఎం .సుధాకర్ (9866015602), పి .నారాయణ (7989392971) నెంబర్ల సంప్రదించాలని కోరారు. ఈ పోటీలలో డబుల్స్ విన్నర్స్‌కు 40 వేల రూపాయలను, డబుల్ రన్నర్స్‌కు 25వేల రూపాయలు, సింగిల్స్ విన్నర్స్ కు 25వేల రూపాయలు, సింగల్ రన్నర్స్ కు 15 వేల రూపాయలు, డబుల్స్ సెమీఫైనల్ లూసర్సుకు 12 వేల రూపాయలు, సింగిల్స్ సెమీఫైనల్ లూసర్సుకు 8000 రూపాయలు,డబుల్ క్వార్టర్ ఫైనల్ లూజర్స్ కు 12000 రూపాయలు, సింగల్ క్వార్టర్ ఫైనల్ యూజర్స్ కు 6000 రూపాయలు, బెస్ట్ ప్లేయర్ అవార్డుకు 5000, క్యారమ్స్ పోటీలలో ఓపెన్ ఫినిషింగ్ చేస్తే 1000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. మూడు రోజులపాటు క్రీడాకారులకు భోజన సౌకర్యం కమిటీ వారు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.



టోర్నమెంట్ వివరాలు తెలుపుతున్న నిర్వాహకులు



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

# కుల గణన త్వరగా పూర్తి చేయాలి

**తెలంగాణలో మాదిరి ప్రభుత్వం కులగలను చేపట్టాలి..**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ..**

**పుట్టపర్తి, సెప్టెంబర్ 29 :**
జనగణనలో కులగణన త్వరగా పూర్తి చేయాలని సిపిఐ జాతీయ రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని సాయి ఆరామంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ కుల గణన వీలైనంత త్వరగా రాష్ట్రంలో పూర్తి చేస్తేనే ప్రయోజనం చేకూరుతుందని ఆదిశగా నిర్ణయం తీసుకోవాలన్నారు. కులగనన జరిగితేనే జనాభా దామాస ప్రకారం రాజకీయంగా రిజర్వేషన్ల వర్తింపు ఉంటుందన్నారు. బీసీలలో కూడా కొన్ని కులాలకు మాత్రమే రాజకీయంగా అవకాశం దక్కుతోందన్నారు .జనగణన చేయడం వల్ల ప్రభుత్వం ఆయా కులాల వారికి ఏం చేయాలి ఏ విధంగా వారిని అభివృద్ధిలోకి తీసుకురావాలన్నది తెలుస్తుందన్నారు. తెలంగాణలో మాదిరి ప్రభుత్వం జనగణనకు సంబంధించి నిర్ణయం త్వరగా తీసుకోవాలని ఆయన కోరారు. కర్ణాటక ముఖ్యమంత్రి కులగనన త్వరగా పూర్తిచేసి నివేదిక పంపాలని ఆదేశించారన్నారు. తెలంగాణ ప్రభుత్వం జనాభా లెక్కల ప్రకారం కుల గణన చేపట్టి స్థానిక సంస్థలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగిందన్నారు.బీసీ సంఘాలు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూ వెనుకబడిన కులాల హక్కులను సాధించుకోవడానికి బీసీలు ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.ఈ కార్యక్రమంలో హిందూపూర్ పార్లమెంట్ ఎంపీ బి కే పార్థసారథి , సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ , వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కేటి శ్రీధర్ , బీసీ సంఘాల నాయకులు రమేష్ గౌడ్ , అంపావతిగోవిందు , జి చంద్రమోహన్ , బీసీ ఉద్యోగ సంఘాల నాయకులు రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య , ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు , చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జింకా చలపతి ,సిపిఐ ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శి మధు ,పెనుగొండ సిపిఐ నియోజకవర్గాల శ్రీరాములు, చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు లింగమయ్య, పుట్టపర్తి పట్టణ కార్యదర్శి వినోద్ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సాముకోటి ఆదినారాయణ, బీసీ సంఘాల నాయకులు జయ చంద్రమోహన్,హిందూపురం పట్టణ కార్యదర్శి వినోద్, ఏ ఐ వైఫ్ జిల్లా కార్యదర్శి రాజా ,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మహేంద్ర, అన్ని ప్రాంతాల బిసి నాయకులు పాల్గొన్నారు.



# సరైన పోషకాహారంతో ఆరోగ్యపరమైన జీవితం

**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 29 :**
ఎమ్మిగనూరు మండల పరిధిలో బోడబండ్ల గ్రామాల్లో అంగన్వాడి సెంటర్ లో ప్రతి ఒక్కరూ సరైన పోషణ ఆహారం తీసుకుంటే ఆరోగ్య పరమైన జీవితాన్ని పొందవచ్చని ఐసిడిసి సూపర్వైజర్ కే నీలమ్మ అన్నారు. మండల పరిధిలో బోడబండ గ్రామంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా గర్భవతులు బాలింతలు మహిళలు గ్రామస్తులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం వచ్చేనెల18 తేదీ వరకు జరుగుతాయి అన్నారు. నెల రోజులు పాటు జరిగే ఈ ప్రచారం దేశవ్యాప్తంగా పోషణ ఆహార లోపాన్ని ఎదుర్కోవడానికి సమగ్ర శ్రేయస్సును ప్రోత్సహించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేయడమే లక్ష్యంగాపెట్టుకుందని ఆమె తెలియజేశారు. గర్భిణీలు బాలింతలు మంచి పోషణ విలువలుండే ఆహారం తీసుకుంటే మానసిక స్థాయి పెరగడానికి దోహద పడుతయన్నారు ఆరోగ్యపరమైన ఆహారం తీసుకుంటే కలిగే ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని పేర్కొన్నారు. అలాగే మండల పరిధిలోని బోడి బండ గ్రామంలో సూపర్ వైజర్ నీలమ్మ రాష్ట్రీయ పోషణ మహ్ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో బోడబండ అంగన్వాడి కార్యకర్త దుర్గా దేవి చిన్నాపురం అంగన్వాడి వర్కరు అనసూయ నక్కల మిట్ట అంగన్వాడి కార్యకర్త పద్మ ఆయాలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ఐసిడిసి సూపర్వైజర్ కే నీలమ్మ









బోడిబండ గ్రామంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు, పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# టీం ఇండియాకు చిరు, పవన్ శుభాకాంక్షలు

తెలుగుతేజానికి ప్రశంసల వెల్లువ

ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత క్రికెట్ జట్టు పాకిస్థాన్‌పై ఘన విజయం సాధించి, చారిత్రక మైలురాయిని చేరుకుంది. ఈ అద్భుత విజయంతో దేశవ్యాప్తంగా సంబరాలు అంబరాన్నంటాయి. భారత జట్టు ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి, నైపుణ్యం పై ప్రముఖులు ప్రశంసలు కురిపించారు. యువ ఆటగాడు తిలక్ వర్మ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడడంతో అతనిపై కూడా ప్రశంసల వర్షం కురుస్తుంది. తాజాగా మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియాలో.. ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమిండియా చూపించిన ప్రదర్శన అద్భుతం. టీమ్ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి, నైపుణ్యం, సంయమనం మెచ్చుకోవల్సిందే. ప్రత్యేకంగా తిలక్ వర్మకు అభినందనలు. ప్రతి భారతీయుడికి ఇది గర్వకారణం” అని తెలిపారు. టాలీవుడ్ హీరో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా భారత జట్టు సభ్యులపై ప్రశంసలు కురిపిస్తూ పోస్ట్ పెట్టారు. టీమ్ ఇండియా మరోసారి తమ సత్తా చూపించింది. తొమ్మిదోసారి ఆసియా కప్ టైటిల్ కైవసం చేసుకుంది. జట్టు సమష్టికృషితోనే ఈ చారిత్రక విజయం సాధ్యమయ్యింది అని అన్నారు. ఇది మన భారతదేశానికి ముందస్తు దసరా కనుక. దీన్ని దేశమంతా సెలబ్రేట్ చేసుకుంటుంది అని పవన్ కళ్యాణ్ పోస్ట్ చేయగా, ఇది కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తమిళ, మలయాళ సినీ తారలు కూడా భారత జట్టును అభినందించారు. మలయాళ సూపర్ స్టార్లు మమ్ముట్టి, మోహన్ లాల్, తదితరులు భారత జట్టు విజయాన్ని మెచ్చుకున్నారు. మమ్ముట్టి మాట్లాడుతూ, “టీమిండియా కేవలం ఆసియా కప్ గెలవడమే కాకుండా, అన్ని మ్యాచ్‌లలో పకడ్బందీగా ఆధిపత్యం చూపించింది. ఇది వారి అసాధారణ సామర్థ్యాన్ని నిరూపిస్తుంది” అని పేర్కొన్నారు.యువ నటుడు నిఖిల్ సిద్ధార్థ్ కూడా తన ఆనందాన్ని ట్విట్టర్‌లో పంచుకున్నారు. ఈ విజయం భారత క్రికెట్‌కి గర్వకారణం. తిలక్ వర్మ మంచి ఆటగాడు, అతని ప్రదర్శన చాలా అద్భుతంగా ఉంది అంటూ అభినందనలు తెలిపారు.



# నేచురల్ లుక్స్‌లో డింపుల్ హయాతి


అందం అభినయం ఉన్నా కూడా చాలా మంది హీరోయిన్స్ అదృష్టం కలిసి రాక రేస్ లో వెనకపడుతున్నారు. సినిమా అవకాశాలు అందుకుంటున్నా కూడా సరైన హిట్స్ లేక స్టార్ డమ్ తెచ్చుకోలేకపోతున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నప్పటికీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేక పోతున్నారు. వారిలో డింపుల్ హయాతి ఒకరు. అందం అభినయం ఉన్న ఈ గ్లామర్ బ్యూటీ తన వయ్యారంతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. ఇక తెలుగు, తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసింది. కానీ అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. హీరోయిన్ గానే కాదు.. గెస్ట్ రోల్స్ చేసింది. అలాగే స్పెషల్ సాంగ్ కూడా చేసింది.. అయినా స్టార్ డమ్ అందుకోలేకపోయింది. డింపుల్ హయాతి 2017లో ‘గల్ఫ్’ సినిమాతో సినీరంగంలోకి వచ్చింది. ఆతర్వాత 2019లో యురేక సినిమాలో నటించింది. అయినా కూడా గుర్తింపు రాలేదు. అదే సమయంలో వరుణ్ తేజ్ నటించిన ‘గద్దలకొండ గణేష్’ సినిమాలో ‘జర్ర జర్ర ‘ పాటలో నటించింది. ఈ పాటలో హాట్ లుక్ లో మెరిసి ఆకట్టుకుంది. ఆతర్వాత రవితేజ నటించిన ఖిలాడీ సినిమాలో మరోసారి తన గ్లామర్ తో ఆకట్టుకుంది. చివరిగా రామబాణం అనే సినిమాలో కనిపించింది. కానీ ఈ సినిమా కూడా హిట్ అవ్వలేదు. ఇక ఇప్పుడు యంగ్ హీరో శర్వానంద్ తో కలిసి నటిస్తుంది డింపుల్. బోగి అనే టైటిల్ తో తెరకెక్కుతున్న సినిమాలో డింపుల్ హీరోయిన్ గా ఎంపికైంది. ఇటీవలే ఈ సినిమా నుంచి గ్లింప్స్ విడుదల చేశారు.



# క్యూట్ రీతూ వర్మ

తెలుగమ్మాయి రీతూ వర్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన ఈ భామ ఇప్పుడు హీరోయిన్‌గా మారిన సినిమాలు చేస్తోంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ వరుసగా సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. కెరీర్ బిగినింగ్ లో పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటించింది ఈ భామ. ఆతర్వాత సినిమాల్లోకి వచ్చింది. ఎన్టీఆర్ హీరోగా నటించిన బాద్షా సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా హీరోయిన్ చెల్లి పాత్రలో మెరిసింది. ఆ తర్వాత కొంత గ్యాప్ ఇచ్చింది. ఇక హీరోయిన్ గా మారి తొలి సినిమాతోనే ఆకట్టుకుంది. 2013లో ప్రేమ ఇష్క్ కాదల్ అనే సినిమాలో హీరోయిన్ గా చేసింది రీతూ వర్మ. ఈ సినిమా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోకపోయినా.. ఈ చిన్నది తన నటనతో మెప్పించింది. ఆతర్వాత నా రాకుమారుడు, ఎవడే సుబ్రహ్మణ్యం సినిమాల్లో హీరోయిన్ గా చేసి ఆకట్టుకుంది. ఇక 2016లో వచ్చిన పెళ్ళిచూపులు సినిమా ఈ బ్యూటీకి మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది. ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది. నిన్నిలా నిన్నిలా, టక్ జగదీష్, ఒకే ఒక జీవితం, కణం, ఆకాశం, మార్క్ ఆంటోని సినిమాలు చేసింది. ఈ భామ నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాల ఎంచుకుంటూ రాణిస్తుంది. ఇటీవలే శ్రీవిష్ణుతో స్వాగ్ , సందీప్ కిషన్ తో మజాకా సినిమాలు చేసింది. ఈ రెండు సినిమా అంతగా ఆకట్టుకోకపోయినా యావరేజ్ గా మిగిలాయి. ఇప్పుడు ఈ చిన్నది ఓ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందు రానుంది. దేవిక అండ్ డానీ అనే టైటిల్ తో ఈ వెబ్ సిరీస్ రానుంది. ఈ క్రమంలోనే రీతూ వర్మ కొన్ని క్రేజీ ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంది. ఈ ఫోటోలు నెటిజన్స్ ను కట్టిపడేస్తున్నాయి.





# నా ప్రతి విజయం వెనుక నా భార్య శాలిని.. అజిత్

తన విజయాల వెనుక భార్య షాలిని హస్తం ఎంతో ఉందని చెబుతూ ప్రముఖ తమిళ నటుడు అజిత్ కుమార్ తాజా ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. రీసెంట్‌గా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాలను ఎలా బ్యాలెన్స్ చేస్తున్నారన్న విషయంపై స్పందించారు. భార్య షాలిని సహకారం లేకపోతే తాను ఇంతదూరం రావడం సాధ్యపడేదికాదని అజిత్ స్పష్టంగా పేర్కొన్నారు. “మేము 2002లో పెళ్లి చేసుకున్నాం. అప్పటినుంచి ఆమె నాకు బలంగా నిలిచింది. నేను రేసింగ్‌కు తిరిగి వచ్చినప్పుడు కూడా ఆమె నాతోపాటే వచ్చేది. ఇంటి విషయాలు, పిల్లల సంరక్షణ, నా పనులపై దృష్టి అన్నింటినీ సమర్థంగా నిర్వహించేది అని ఆయన అన్నారు. పిల్లలు పుట్టిన తర్వాత షాలిని ఎక్కువగా ఇంటికే పరిమితమైపోయినా, మోటార్ స్పోర్ట్స్ పట్ల ఆసక్తిని మాత్రం కొనసాగిస్తోందని తెలిపారు. తన కుమారుడు గో-కార్టింగ్ ప్రారంభించిన విషయాన్ని వెల్లడించిన అజిత్, “అతను రేసింగ్‌ను కొనసాగిస్తాడో లేదో అతడే నిర్ణయించాలి. సినిమాలు అయినా, రేసింగ్ అయినా నేను నా అభిప్రాయాలను పిల్లలపై రుద్దను. వారు తమ ఇష్టమైన దారిని ఎంచుకోవాలి. వారికి నేను పూర్తి మద్దతు ఇస్తాను,” అని అన్నారు. వృత్తిపరంగా తరచూ ప్రయాణాల్లో ఉండడం వల్ల పిల్లలతో గడిపే సమయం కొంత మేర కోల్పోతున్నానని, కానీ నిజంగా ప్రేమించే పనిని చేస్తే కొన్ని త్యాగాలు అవసరమేనని భావోద్వేగంగా పేర్కొన్నారు. ప్రొఫెషనల్ రేసర్‌గా అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించిన అజిత్ ఇటీవల 24హెచ్ దుబాయ్ కారు రేసింగ్ పోటీలో తన జట్టుతో కలిసి మూడో స్థానం సాధించగా, ఇటలీలో జరిగిన 12 రేస్‌లోనూ మూడో స్థానం దక్కించుకున్నారు. సినిమాల పరంగా ఈ ఏడాది ‘పట్టుదల’ మరియు ‘గుడ్ బ్యాడ్ అగ్లీ’ చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన అజిత్, త్వరలో తన తదుపరి సినిమా వివరాలను అధికారికంగా ప్రకటించనున్నట్టు సమాచారం. రేసింగ్ ట్రాక్‌లో వేగంగా పరిగెత్తే అజిత్, జీవితాన్ని మాత్రం నెమ్మదిగా, విలువలతో, ప్రేమతో నడిపించడంలోనూ ముందున్నారు.

# మనల్ని మనం ప్రేమించడమే ప్రేమ

మనల్ని మనం ప్రేమించడమే నిజమైన ప్రేమ : సమంత టాలీవుడ్ స్టార్ నటి సమంత మళ్లీ తన వ్యక్తిగత జీవితం, ఆలోచనలు గురించి ఓపెన్‌గా మాట్లాడారు. సోషల్ మీడియాలో షేర్ చేసిన ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. సమంత చెప్పినదాని ప్రకారం, 20 ఏళ్ల వయసులో తాను గుర్తింపు కోసం పరుగులు పెట్టి, రెస్ట్ లేకుండా జీవితం గడిపేసిందని, ఆ ప్రక్రియలో తనను తాను కోల్పోయానని పేర్కొన్నారు. ప్రేమ అంటే ఏమిటో ఎవరూ చెప్పలేదు. కానీ 30 ఏళ్లకు వచ్చేసరికి మహిళలు చూసే ప్రతి విషయం భిన్నంగా ఉంటుంది. అందం, ఆలోచనల్లో మార్పు వస్తుంది” అని చెప్పారు. మనల్ని మనమే ప్రేమించుకోవడమే నిజమైన ప్రేమ అని ఇప్పుడు అర్థమైంది. నా ఆలోచన విధానాన్ని పూర్తిగా మార్చుకున్నాను. గతంలో చేసిన తప్పుల జ్ఞాపకాలను మోయడం మానేశాను. ప్రతి అమ్మాయి కూడా ఇలాగే ముందుకు సాగాలని కోరుకుంటున్నాను” అంటూ భావోద్వేగంగా మాట్లాడారు.ఇక అభిమానులకు పలు విషయాల గురించి సూచించిన సమంత.. జీవితాన్ని ఆస్వాదించండి, పరుగు తగ్గించండి. మీరు మీలా ఉన్నప్పుడే గర్వంగా, ధైర్యంగా, ఆనందంగా ఉండగలరు. అప్పుడే నిజమైన స్వేచ్ఛ అనుభూతి వస్తుంది” అని చెప్పారు.ఈ వ్యాఖ్యలతో సమంత చైతన్యతో విడాకుల తర్వాత ఎదుర్కొన్న ఒత్తిడి నుంచి బయటపడే ప్రయత్నం చేస్తోందని, ఇంకా పూర్తిగా తేరుకోలేదని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. అయితే ఆమె చెప్పిన మాటల్లో కొత్త ఆత్మవిశ్వాసం కనిపిస్తోంది. కెరీర్ మొదట్లో ఎన్నో ఇబ్బందులు పడ్డ సమంత ఆ తర్వాత మెల్లగా నిలదొక్కుకొని స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. పెద్ద హీరోలతో సినిమాలు చేస్తూ ఓ రేంజ్‌కి వెళ్లిన తర్వాత అక్కినేని హీరో నాగ చైతన్యని వివాహం చేసుకుంది. నాలుగేళ్ల తర్వాత ఎందుకో వారిరివురు విడిపోయారు. ఇప్పటికీ వారి విడాకులకి సంబంధించి క్లారిటీ లేదు. ఇక మయోసైటిస్ బారిన పడి చాలా ఇబ్బందులు ఎదుర్కొన్న సమంత క్రమంగా కోలుకొని కెరీర్‌పై ఫోకస్ పెట్టింది. ఫ్యామిలీ మ్యాన్, సిటాడెల్: హనీ, బన్నీ లాంటి సినిమాలతో సమంత క్రేజ్ బాలీవుడ్‌కి కూడా పాకింది. ప్రస్తుతం నిర్మాతగా కూడా సత్తా చాటుతుంది.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD .. PRGI No- APTEL/25/A2739, Cell- 9963496956, 7382712780.